గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక




హైదరాబాద్   సంపుటి : 01   సంచిక : 172,   ఎడిటర్,భీముడు నాయక్   పేజిలు : 12, వెల రూ. 1, సోమవారం - 29- జూలై - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## అమెరికా : ఆ పిల్లలు వెనక్కు రాక తప్పదు

### త్రిశంకు స్వర్గంలో యూఎస్ ఇండియన్ చిల్డ్రెన్

న్యూఢిల్లీ :అమెరికాలోని దాదాపు 2.5 లక్షల మంది పిల్లల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. చిన్నప్పటి నుంచి అమెరికాలో పెరిగినా, అక్కడే చదువుకున్నా.. నిబంధనల ప్రకారం దేశం విడిచి స్వదేశానికి వెళ్లక తప్పని పరిస్థితి వారిది. వీరిలో వేలాది మంది భారతీయ సంతతి పిల్లలున్నారు.'చిన్నప్పటి నుంచీ అమెరికాలో ఉన్నా.. ఆ పిల్లలు వెనక్కు రాక తప్పదు: త్రిశంకు స్వర్గంలో యూఎస్ ఇండియన్

2లో



## హైదరాబాద్ లో మరో కొత్త వైరస్....

### నోరో వైరస్ తో అప్రమత్తం

హైదరాబాద్ : కరోనా వైరస్ ప్రపంచ దేశాలను వణికించి. కరోనా మహమ్మారి వల్ల లక్షలాదిమంది మృత్యువాత పడ్డారు. అందరూ ఊపిరి పీల్చుకుంటున్న వేళ తెలంగాణ రాజధాని వాసులపై బాంబు పడ్డంత పనైంది.హైదరాబాద్ నగరంలో మరో వైరస్ విజృంభిస్తోంది. వేగంగా వ్యాపించే నోరో వైరస్‌పై గ్రేటర్

## తిరుమల : పాలకమండలిలో కూడా నిబద్ధతతో పనిచేసే వారే ఉండాలి

తిరుమల కొండపై మార్పు మొదలైంది!



తిరుమల : తిరుమల కొండపై మార్పు మొదలైంది.గతంలో ఉన్న సౌకర్యాలు తిరిగి మొదలయ్యాయి. లడ్డూ దగ్గర నుండి తిరుమల కొండపై అధిక రేటుకు అమ్మే వాటర్ బాటిల్స్ వరకు అన్నింటిపై

2

# ఒవైసీని డిప్యూటీ సీఎం చేస్తా .!!

- అక్బరుద్దీన్ డిప్యూటీ సీఎం చేస్తానని హామీ
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి సంచలనం
- ఇతర రాజకీయ పార్టీల్లోనూ భారీగా చర్చ
- ఓల్డ్ సిటీకి మెట్రో రైలు తీసుకొస్తా
- సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీలో శనివారం చర్చ వాడివేడిగా జరిగింది. ఈ క్రమంలో హైదరాబాద్ అభివృద్ధిపై మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఇచ్చిన హామీ నెరవేర్చకపోతే, ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీని డిప్యూటీ సీఎంను చేస్తానని హామీ ఇచ్చారు. దాంతో సభలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'హైదరాబాద్‌కు మెట్రో రైలును తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. నగరంలో మెట్రో ఏర్పాటు చేసింది కాంగ్రెస్



ప్రభుత్వమే. కానీ ఆ తరువాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం మెట్రో రైలును నిర్లక్ష్యం చేసింది. మేం హైదరాబాద్‌కు తీసుకురాగలిగాం. కానీ గత ప్రభుత్వం ఓల్డ్ సిటీకి మెట్రోను తీసుకురావడంలో పూర్తిగా విఫలమైంది. అసెంబ్లీ వేదికగా మాటిస్తున్నాను. ఈ ప్రభుత్వం గడువు ముగిసేలోగా ఓల్డ్ సిటీకి మెట్రో తీసుకొస్తాం. మెట్రోలోనే వచ్చి ఓల్డ్ సిటీలో ఓట్లు అడుగుతాం. ఒకవేళ అలా జరగని పక్షంలో వచ్చే ఎన్నికల్లో చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీని కాంగ్రెస్ తరఫున కొడంగల్ నుంచి ఎన్నికల్లో పోటీ చేయిస్తాం. కాంగ్రెస్ బీఫారమ్ మీద పోటి చేయించి, అక్బరుద్దీన్ ను గెలిపించు కుంటాం. ఆపై డిప్యూటీ సీఎంగా పదవిలో కూర్చోబెడతాం' అని వ్యాఖ్యానించారు.'బీఆర్ఎస్ దోస్తులకు పదేళ్లు అవకాశం ఇచ్చారు. ఈ నాలుగేళ్లలోనే చంద్రాయణ్ గుట్టకు (ఓల్డ్ సిటీకి) మెట్రో రైలు తీసుకొస్తాం. మెట్రో రైలులో వచ్చి ఓట్లు అడిగేలా చేస్తాం. ఒకవేళ మెట్రో రైలు తీసుకురాకపోతే.. ఒకవేళ ఇష్టం అంటే, కొడంగల్ సీటు అక్బరుద్దీన్ ఒవైసీకి ఇప్పిస్తా. చాంద్రాయణ్ గుట్టలో కాదు మా దోస్త్ అక్బరుద్దీన్ కు నా బీ ఫారమ్ ఇచ్చి కొడంగల్ నుంచి పోటీ చేపిస్తాం. అక్కడ గెలిపించుకుని అసెంబ్లీలో డిప్యూటీ సీఎంగా కూర్చోబెట్టే పూర్తి బాధ్యతను నేను తీసుకుంటాను. ఇందులో ఏ సందేహం వద్దు. ఫలక్ నుమా నుంచి

**ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీని డిప్యూటీ సీఎం చేస్తానని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అసెంబ్లీ సాక్షిగా అందుకు ఓ షరతు సైతం పెట్టారు. గౌలిగుడ బస్టాండ్ నుంచి ఫలక్ నుమ, ఫలక్ నుమ నుంచి చాంద్రాయణ గుట్ట వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ మెట్రో రైలు తీసుకొచ్చి చూపిస్తామని' సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఎంఐఎం ఎమ్మెల్యే అకర్బరుద్దీన్ కు హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర రాజకీయ పార్టీల్లోనూ భారీగా చర్చ జరుగుతోంది.**

## పారి పోతున్నారు...!!ఎవరేంటి.. వాళ్లూ జారుకుంటున్నారు..!



విజయవాడ :ఎమ్మెల్సీ దారి పక్కదారి పడుతున్నట్లు తెలుస్తుంది. జగన్ తానొకటి తలిస్తే.. వైసీపీ నేతలు మరొకటి తలుస్తున్నారు. అధికారం పోతే పోయింది అయినా ఇంకా అప్పర్ హ్యాండ్ తమదే అన్న ధీమాతో

2

## నితీష్ డుమ్మా రాజకీయంగా పలు అనుమానాలు



న్యూఢిల్లీ : ఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ ముఖ్యమైన సమావేశంలో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పాల్గొనలేదు. ఈ సమావేశానికి బీహార్ నుండి ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి మరియు విజయ్ కుమార్ సిన్హా ప్రాతినిధ్యం వహించారు. అయితే ఈ కీలక సమావేశానికి ముఖ్యమంత్రి నితీష్ కుమార్ గైర్హాజరు మిగతా..2లో

## పవన్‌ను కదిలించిన

# తిరుపతి సమస్య



### తిరుపతి ఎస్పీకి పవన్ కల్యాణ్ ఫోన్ డిప్యూటీ సీఎం ఏం చేశారంటే? అటవీ శాఖపై పవన్ కల్యాణ్ సమీక్ష

**రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలిస్తున్నారు. తిరుపతి నుంచి వచ్చిన ఓ సమస్య పవన్ కల్యాణ్ ను కదిలించింది. దీంతో పవన్ వెంటనే తిరుపతి ఎస్పీకి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.**

మంగళగిరి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్...అధికారం చేపట్టినప్పటి నుంచీ అధికారులను పరుగులు పెట్టిస్తురు. తాజాగా తన కార్యాలయానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలిస్తున్నారు. శనివారం ఉదయం నుంచి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్... తన కార్యాలయ సిబ్బందితో కలసి ప్రతి అర్జీని చదువుతున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, పర్యావరణం, అటవీ శాఖలపై వచ్చిన అర్జీలతోపాటు ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను, ఎదురవుతున్న ఇబ్బందులను పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత శాఖల అధికారులకు పంపించడంతోపాటు, సమస్య తీవ్రతను బట్టి అధికారులతో మాట్లాడుతున్నారు.తిరుపతి జిల్లా వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ, 6వ వార్డు, ఫస్ట్ లేన్ నుంచి మహిళలు, వృద్ధులు తెలియచేసిన సమస్య పవన్ కల్యాణ్ ను కదిలించింది. ముఠాలుగా ఏర్పడిన కొందరు యువకులు బైక్స్ పై ప్రమాదకరంగా, వేగంగా వీధుల్లో సంచరిస్తూ విద్యార్థినులను, మిగతా..2లో

## ఒకటో తేదీన 99 శాతం అవ్వాతాతలకు పెన్షన్ పంపిణీ

- ఏపీ సర్కార్ మరోసారి రెడీ !
- అధికారులకు సన్నాహక ఆదేశాలు
- జారీ చేసిన సెల్ప్ సీఈవో
- వాలంటీర్లు లేకుండా పెన్షన్లు
- సచివాలయ ఉద్యోగులతోనే పంపిణీ
- ప్రజాప్రతినిధులు కూడా పాల్గొనే అవకాశం



ఏపీ ప్రభుత్వం సామాజిక పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు చేసింది. ఒకటో తేదీనే అందరికీ చేరిపోవాలని పక్కా ఏర్పాట్లు చేస్తోంది. ప్రజాప్రతినిధులు కూడా పాల్గొననున్నారు.

## చంద్రబాబుకు టాప్ ప్రయారిటీ..

# అలిగిన దీదీ..

### నీతి ఆయోగ్ నుంచి వాకౌట్!



న్యూఢిల్లీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడేందుకు 20 నిమిషాల సమయం ఇచ్చారని.. కానీ తనకు మాత్రం కేవలం ఐదు నిముషాలు మాత్రమే సమయం ఇచ్చారనీ, ఈ వివక్షకు నిరసనగా తాను సమావేశం నుంచి వాకౌట్ చేసినట్లు మమత చెప్పారు. ఢిల్లీ రాష్ట్రపతి భవన్‌లోని కల్చరర్ సెంటర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం నుంచి తృణమూల్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వాకౌట్ చేశారు.తఎన్డీఏ కీలక భాగస్వామిగా ఉన్న బీహార్ సీఎం, జేడీయూ అధినేత నితీష్ కుమార్.. ఆ సమావేశానికి రాకుండా డిప్యూటీ సీఎంలను పంపించారు. మరోవైపు.. బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం తమ రాష్ట్రాలపై వివక్ష చూపిస్తోందని ఆరోపిస్తూ ఇండియా కూటమిలోని పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల సీఎంలు నీతి ఆయోగ్ సమావేశానికి హాజరు కాకుండా బహిష్కరించాయి.అయితే ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీ అయిన తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ సమావేశాలనికి హాజరయ్యారు. అయితే సమావేశం మధ్యలోనే ఆమె వాకౌట్ చేశారు. మిగతా..2లో

## బాధ్యతా రాహిత్యమే ఆ మరణాలకు కారణం..

- ఢిల్లీలోని ఓ కోచింగ్ సెంటర్ లోకి పోటెత్తిన వరద
- నీట మునిగి ముగ్గురు అభ్యర్థులు మృతి చెందడంపై రాహుల్ స్పందన
- ఇది వ్యవస్థల వైఫల్యం అని వ్యాఖ్య



ఢిల్లీ: ఢిల్లీలో భారీ వర్షాలతో ఓ సివిల్స్ కోచింగ్ సెంటర్ లోకి వరద పోటెత్తి.. ముగ్గురు చనిపోయిన ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రభుత్వ వ్యవస్థల వైఫల్యమే ఈ దారుణానికి కారణమని ఆయన పేర్కొన్నారు. పేలవమైన భవన నిర్మాణ ప్రణాళిక,

## పవన్ కల్యాణ్, నారా లోకేశ్ లకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం చంద్రబాబు



అమరావతి: ఏపీలో పలు ప్రభుత్వ పథకాలకు కూటమి ప్రభుత్వం పేర్లు మార్చిన సంగతి తెలిసిందే. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందిస్తూ, సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ లకు అభినందనలు తెలియజేశారు. స్ఫూర్తి ప్రదాతల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టడం హర్షణీయం అని పేర్కొన్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. "విద్యాశాఖ అమలు చేసే పథకాలకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ, డాక్టర్ అబ్దుల్ కలాం వంటి స్ఫూర్తిదాయకమైన వ్యక్తుల పేర్లు పెట్టడాన్ని స్వాగతించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గారికి ధన్యవాదాలు. ఆ పేర్లు ప్రతిపాదించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ గారికి అభినందనలు" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

## ఇది హిస్టారికల్ మెడల్... పారిస్ ఒలింపిక్స్ లో మను బాకర్ ఘనతపై ప్రధాని మోదీ స్పందన

పారిస్ ఒలింపిక్స్ లో భారత్ బోణీ

10 మీటర్ల ఎయిర్ పిస్టల్ అంశంలో మను బాకర్ కు కాంస్యం

అభినందనలు తెలిపిన ప్రధాని మోదీ



ఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్ లో భారత్ కు తొలి పతకం లభించింది. అది కూడా చరిత్రలో నిలిచిపోయేలా పతకం దక్కింది. మహిళా షూటర్ మను బాకర్

# అమెరికా : ఆ పిల్లలు వెనక్కు రాక తప్పదు

మొదటి పేజి తరువాయి

చిల్డ్రెన్'చిన్నప్పటి నుంచీ అమెరికాలో ఉన్నా.. ఆ పిల్లలు వెనక్కు రాక తప్పదు: త్రిశంకు స్వర్గంలో యూఎస్ ఇండియన్ చిల్డ్రెన్అధికారిక గణాంకాల ప్రకారం.. అమెరికాలో దాదాపు 2.5 లక్షల మంది పిల్లల పరిస్థితి త్రిశంకు స్వర్గంలో ఉన్నట్లుగా ఉంది. వారిలో వేలాది మంది భారతీయ కుటుంబాలకు చెందినవారు ఉన్నారు. వారి భవిష్యత్తుపై నిర్ణయం తీసుకోకుండా, రిపబ్లికన్, డెమొక్రాట్ పార్టీల నాయకులు బ్లేమ్ గేమ్ ఆడుతున్నారు.వివరాల్లోకి వెళితే, అమెరికాలోకి చిన్న వయస్సులో తల్లిదండ్రులతో కలిసి వచ్చి, అక్కడే పెరిగి, అక్కడే చదువుకుని, తాము కూడా అమెరికన్లమే అని భావించే 2.5 లక్షల మంది పిల్లలను, మీది అమెరికా కాదు, మీరు మీ స్వదేశం వెళ్లాల్సిందే అని అమెరికా చట్టాల్లోని నిబంధనలు చెబుతున్నాయి. చట్టబద్ధమైన వలసదారులు అంటే టెంపరరీ వర్క్ వీసాపై అమెరికాకు వచ్చేవారు తమతో పాటు పిల్లలను డిపెండెంట్ లుగా తీసుకువస్తారు. అక్కడే వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తారు. అయితే, అమెరికా చట్టాల ప్రకారం, ఆ పిల్లలకు 21 ఏళ్లు నిండగానే, వారికి డిపెండెంట్ హోదా ముగుస్తుంది. అంటే, వారు డిపెండెంట్లు గా అమెరికాలో నివసించడానికి అర్హత కోల్పోతారు. 21 ఏళ్లు నిండిన తర్వాత వారిని యునైటెడ్ స్టేట్స్ నుండి బహిష్కరించబడే ప్రమాదం ఉంది.యూఎస్ లో ఈ సమస్యను 'ఏజింగ్ ఔట్' అంటున్నారు. ఈ పిల్లలనే 'డాక్యుమెంటెడ్ డ్రీమర్స్ అంటున్నారు. అమెరికా ఇమ్మిగ్రేషన్ చట్టాలు- ఇమ్మిగ్రేషన్ అండ్ నేషనాలిటీ యాక్ట్ (ఐఎన్ఏ)- పిల్లలు 21 ఏళ్లు వచ్చేసరికి, ఒకవేళ, అప్పటికీ వారి తల్లిదండ్రులు శాశ్వత నివాస హోదాను పొందకపోతే, ఆ పిల్లలు అమెరికాను విడిచిపెట్టాలని నిర్దేశిస్తున్నాయి. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం, నేషనల్ ఫౌండేషన్ ఫర్ అమెరికన్ పాలసీ (ఎన్ఎఫ్ఏపి) సర్వే నవంబర్ 2023 ప్రకారం, డిపెండెంట్లతో సహా 12 లక్షలకు పైగా భారతీయులు ఈబీ -1, ఈబీ -2, ఈబీ -3 వీసా కేటగిరీలలో గ్రీన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు.గ్రీన్ కార్డ్ కోసం అర్హులైన చాలా మంది దశాబ్దాల తరబడి ఎదురు చూసే పరిస్థితి రావడానికి రిపబ్లికన్ లు కారణమని డెమొక్రాటిక్ పార్టీ విమర్శిస్తోంది. ఈ సమస్య పరిష్కారానికి ఉద్దేశించిన ద్వైపాక్షిక ఒప్పందాన్ని వారు రెండుసార్లు తిరస్కరించారని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరీన్ జీన్-పియరీ విమర్శించారు. ఈ డాక్యుమెంటెడ్ డ్రీమర్స్ ను క్షించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని బైడెన్ అడ్మినిస్ట్రేషన్ ను సెనేటర్ అలెక్స్ పాడిల్లా నేతృత్వంలోని 43 మంది చట్టసభ సభ్యుల బృందం కోరింది.ఇదిలావుండగా, భావోద్వేగ, ఆచరణాత్మక ఇబ్బందులను ఎత్తిచూపుతూ ఈ డాక్యుమెంటెడ్ డ్రీమర్ల వ్యక్తిగత కథనాలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. భారత సంతతికి చెందిన పాడ్ కాస్టర్ ద్వారకేష్ పటేల్ తన అనుభవాన్ని ఎక్స్ లో పంచుకున్నారు. తన కుటుంబం ఎదుర్కొంటున్న ఆందోళనను వివరించారు. పటేల్ 8 సంవత్సరాల వయస్సులో అతని కుటుంబం అమెరికాకు వెళ్లింది. కాని అతని తండ్రి ఇప్పటికీ హెచ్ 1 బీ వీసాపైనే ఉన్నారు. పటేల్ కు 21 ఏళ్లు వచ్చేనాటికి కూడా ఇంకా గ్రీన్ కార్డు పొందలేదు. దాంతో, పటేల్ కు ఒకవేళ హెచ్ 1 బీ వీసా రాకపోతే, అతడు భారత్ కు తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# హైదరాబాద్ లో మరో కొత్త వైరస్....

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ నగరవాసులను అప్రమత్తం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా జీహెచ్ఎంసీ పలు సూచనలు జారీ చేసింది. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై భాగ్యనగరవాసులకు సూచనలు చేసింది.నోరో వైరస్ వ్యాధితో జాగ్రత్త!! కలుషిత నీరు, ఆహారం కారణంగా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది.' అని పేర్కొంది. చలిజ్వరం,వాంతులు,విరేచనాలు,నీరసం,కడుపు నొప్పి, డీహైడ్రేషన్ ఈ నోరో వైరస్ లక్షణాలు అని పేర్కొంది.ప్రస్తుతం నోరో వైరస్ కేసులు నగరంలోని యాకుత్‌పురా,మలక్ పేట, డబీర్‌పురా,పురానాహవేలీ, మొఘల్‌పురలతో పాటు పలు ప్రాంతాల్లో నమోదయ్యాయి. నోరో వైరస్ బారిన పడినవారు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.చేతులను సబ్బుతో శుభ్రంగా కడగాలి.కాచి చల్లార్చిన, వడపోసిన నీటిని తాగాలి.ఇంటిని,పరిసరాలను క్రిమిసంహారక మందులతో శుభ్రం చేసుకోవాలి.

# ఒవైసీని డిప్యూటీ సీఎం చేస్తా .!!

మొదటి పేజి తరువాయి

చాంద్రాయణ్ గుట్ట వరకు రూ.2675 కోట్లు ఖర్చు పెట్టి మెట్రో రైలు పూర్తి చేస్తాం. భూ సేకరణ ప్రక్రియ సైతం జరుగుతోంది. గౌలిగుడ బస్టాండ్ నుంచి ఫలక్ నుమ, ఫలక్ నుమ నుంచి చాంద్రాయణ గుట్ట వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ మెట్రో రైలు తీసుకొచ్చి చూపిస్తామని' సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఎంఐఎం ఎమ్మెల్యే అకర్బరుద్దీన్ కు హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర రాజకీయ పార్టీల్లోనూ భారీగా చర్చ జరుగుతోంది.

# నితీష్ డుమ్మా రాజకీయంగా పలు అనుమానాలు

మొదటి పేజి తరువాయి

కావడానికి గల కారణం ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. నీతి ఆయోగ్ సమావేశానికి హాజరుకాకుండా నితీష్ కుమార్ తప్పించుకోవడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ నీతి ఆయోగ్ సమావేశాలకు హాజరుకాలేదు. బీహార్ నుండి అప్పటి ఉప ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించారు. ఈసారి కూడా ఉప ముఖ్యమంత్రులిద్దరూ సమావేశానికి హాజరయ్యేందుకు వెళ్లారని జేడీయూ అధికార ప్రతినిధి నీరజ్ కుమార్ తెలిపారు.బీహార్‌కు చెందిన నలుగురు కేంద్ర మంత్రులు కూడా కమిషన్‌లో సభ్యులుగా ఉన్నారు. ఇకపోతే ఈ సమావేశానికి నితీష్ కుమార్ హాజరుకాకపోవడానికి గల కారణాలపై రాజకీయ వర్గాల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు కృషి చేయడమే ఈ సమావేశం ప్రధాన లక్ష్యం. కమిషన్ తొమ్మిదో పాలక మండలి సమావేశంలో 'అభివృద్ధి చెందిన భారతదేశంఏ2047' పత్రంపై వివరంగా చర్చించారు. నీతి ఆయోగ్ ఛైర్మన్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పాల్గొని అభివృద్ధి చెందిన భారతదేశం కోసం తమ ఆలోచనలను పంచుకున్నారు.నితీష్ కుమార్ గైర్హాజరు అవ్వడం మరీ ముఖ్యంగా మమతా బెనర్జీ సమావేశానికి హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. అయితే మమతా బెనర్జీ సమావేశం నుంచి మధ్యలోనే వెళ్లిపోయారు. సభలో మాట్లాడేందుకు తగిన అవకాశం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై తన వ్యతిరేకతను వ్యక్తం చేయడానికి ప్రయత్నించానని, అయితే తనకు 5 నిమిషాలు మాత్రమే ఇచ్చారని, ఇతరులు 10-20 నిమిషాలు మాట్లాడారని ఆమె అన్నారు. ఈ పరిస్థితిని అవమానకరంగా అభివర్ణించిన మమత, ఇది బెంగాల్‌కే కాకుండా అన్ని ప్రాంతీయ పార్టీలకు అవమానకరమని అన్నారు.

## పారి పోతున్నారు...!!ఎవరేంటి..
# వాళ్లూ జారుకుంటున్నారు..!

మొదటి పేజి తరువాయి

జగన్ ఉంటే అది కూడా జరిగేలా కనిపించడం లేదు. ఇప్పటిదాకా ఎమ్మెల్యేలు పార్టీ మారతారని, వాళ్లను కాపాడుకోవడం ఎలా అని జగన్ లెక్కలు వేసుకుంటోంటే.. అధికార పార్టీ మాత్రం అటు నుంచి నరుక్కుంటూ వస్తున్నట్టు కనిపిస్తోంది. శాసన సభలో కావాల్సినంత బలం ఉండటంతో.. కేవలం మండలిపైనే దృష్టిపెట్టినట్టు తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాల అనంతరం వైసీపీ నుంచి వలసలు మొదలు అవుతాయని ప్రచారం జరుగుతోన్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. మండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం మంత్రి లోకేష్ ను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆమె ఒకటి రెండు రోజుల్లో టీడీపీలో చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ఢిల్లీ నుంచి చంద్రబాబు తిరిగి వచ్చాక ఆయన సమక్షంలోనే జకియా ఖానం టీడీపీలో చేరుతారని అంటున్నారు. కొద్ది రోజులుగా వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ మారేందుకు ప్రయత్నం చేస్తున్నారు. కానీ, కూటమి పార్టీల నుంచి ముఖ్యంగా టీడీపీ, జనసేన నుంచి పాజిటివ్ రెస్పాన్స్ లేకపోవడంతో వారంతా సైలెంట్ అయ్యారు. అయితే, గత కొద్ది రోజులుగా మంత్రి,ఎమ్మెల్యేలతో వరుసగా భేటీ అవుతోన్న మండలి డిప్యూటీ చైర్మన్ తాజాగా లోకేష్ ను కలవడంతో ఆమె టీడీపీలో చేరిక దాదాపు కన్ఫాం అయినట్టేననే టాక్ నడుస్తోంది. మండలిలో వైసీపీకి పూర్తి మెజార్టీతో ఉండటంతో అధికార పక్షాన్ని ఇరుకున పెట్టాలని జగన్ భావించారు. ఈమేరకు ఏనాడూ ఎమ్మెల్సీలను పెద్దగా పట్టించుకోని జగన్..ఎన్నికల్లో ఓటమి తర్వాత మొదటిసారి వారితో భేటీ అయి..హితబోధ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు అపాయింట్ మెంట్ కూడా ఇవ్వలేదు. ఇప్పుడు ఎమ్మెల్సీలను నెత్తిన పెట్టుకోవడానికి ఆయన స్వీయ రాజకీయ ప్రయోజనాలే కారణమని ఎమ్మెల్సీలు తమ సన్నిహిత నేతల వద్ద అభిప్రాయపడినట్లు తెలిసింది. పైగా.. మండలిలో కూటమి సర్కార్ తీసుకొచ్చే కీలక బిల్లులను అడ్డుకోవాలని జగన్ చెబుతున్నారు. జగన్ సూచన మేరకు వ్యవహరిస్తే ఎమ్మెల్సీలు తమ క్రెడిబులిటీ దెబ్బతింటుందని భావిస్తున్నారు. దీంతో రాజకీయ భవిష్యత్, ఏపీ ప్రయోజనాల కోసం వైసీపీకి గుడ్ బై చెప్పడమే సరైందని పలువురు ఎమ్మెల్సీలు ఓ అభిప్రాయానికి వస్తున్నారు. జకియా ఖానం చేరిక పూర్తి కాగానే మరికొంతమంది ఎమ్మెల్సీలు సైకిల్ ఎక్కేందుకు రెడీ అవుతారని అంటున్నారు.

## చంద్రబాబుకు టాప్ ప్రయారిటీ.. అలిగిన దీదీ..

మొదటి పేజి తరువాయి

వాకౌట్ చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సమావేశంలో తనకు మాట్లాడే అవకాశం ఇచ్చినట్లే ఇచ్చి మైక్ కట్ చేశారనీ ఆరోపించారు. తమ రాష్ట్రానికి నిధుల కేటాయింపు గురించి తాను మాట్లాడటం ప్రారంభించగానే.. తన మైక్ ఆఫ్ చేశారని ఆమె ఆరోపించారు. కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పశ్చిమ బెంగాల్‌పై వివక్ష చూపారని.. రాష్ట్రానికి నిధులు కేటాయించాలంటూ తాను మాట్లాడగానే తన మైక్ ఆపేసి.. మాట్లాడకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు.సమావేశంలో పాల్గొన్న మిగతా సభ్యుల మాదిరిగానే మాట్లాడేందుకు తనకు తగిన సమయం ఇవ్వకుండా అవమానించారనీ, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడేందుకు 20 నిమిషాల సమయం ఇచ్చారని.. కానీ తనకు మాత్రం కేవలం ఐదు నిముషాలు మాత్రమే సమయం ఇచ్చారనీ, ఈ వివక్షకు నిరసనగా తాను సమావేశం నుంచి వాకౌట్ చేసినట్లు మమత చెప్పారు. భవిష్యత్తులో ఇంకెప్పుడూ తాను నీతి ఆయోగ్ సమావేశానికి హాజరుకానని మమత శపథం చేశారు. అయితే మమతా బెనర్జీ ఆరోపణలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొందరు నేతలు బాయ్‌కాట్ చేసేందుకు నీతి ఆయోగ్ సమావేశాన్ని ఒక వేదికగా చేసుకున్నారని పేర్కొంది.

# పవన్‌ను కదిలించిన తిరుపతి సమస్య



యువతులను, మహిళలను వేధిస్తున్నారని... వృద్ధులను భయపెడుతున్నారని లేఖ రాశారు. అదే విధంగా యువతుల ఫోటోలు తీసి ఇంటర్నెట్ లో పెట్టి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, మద్యం తాగి ఇళ్ల ముందు భారీ శబ్దాలు చేస్తూ పాటలు పెట్టడం, ఇళ్లపై రాళ్లు వేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఆ యువకులు వివరాలు, బైక్స్ పై వేగంగా సంచరిస్తున్న ఫొటోలను, వాహనాల నంబర్లను సైతం తమ ఫిర్యాదుకు జత చేశారు. గతంలో ఆ యువకులను పట్టుకొని హెచ్చరిస్తే... రోడ్డుపైకి వస్తే దాడి చేస్తామని బెదిరించారని బాధితులు తెలిపారు. ఆ యువకులు ఒక మహిళా ఎస్పైను సైతం వేధించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఫిర్యాదుపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్... తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడుతో ఫోన్ లో మాట్లాడారు. వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ నుంచి వచ్చిన సమస్యను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఆడ పిల్లలను, మహిళలను వేధించే వారిపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ సమస్యపై వెంటనే దృష్టి సారిస్తామని తగిన చర్యలు తీసుకొంటామని తిరుపతి ఎస్పీ తెలిపారు.ఏనుగుల బారి నుంచి ప్రజల్ని, పంటల్ని కాపాడేందుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. శనివారం అటవీశాఖ ఉన్నతాధికారులతో అరణ్య భవన్ ఆయన సమీక్ష నిర్వహించారు. ఏనుగుల వల్ల పంటలు ధ్వంసంపై అటవీశాఖ ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో పవన్ చర్చించారు. చిత్తూరు, పార్వతీపురం జిల్లాల్లో ఏనుగుల గుంపులు పంటలను ధ్వంసం చేయడం, జనావాసాల్లోకి ప్రవేశించి దాడులు చేస్తుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని పవన్ కల్యాణ్ అన్నారు. ఏనుగుల సమస్యపై తగిన చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. చిత్తూరు, పార్వతీపురం జిల్లాల రైతులు, ప్రజల నుంచి ఏనుగుల సమస్యపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయని పవన్ అన్నారు. ఏనుగుల గుంపును తిరిగి అడవుల్లోకి పంపేందుకు అటవీశాఖ వద్ద కుంకీ ఏనుగుల కొరత ఉందని అధికారులు డిప్యూటీ సీఎంకు తెలియజేశారు. కర్ణాటకలో కుంకీ ఏనుగులు సంఖ్య ఎక్కువగా ఉందని, వాటిని తీసుకురా గలిగితే ఈ ఏనుగుల సమస్య నివారించవచ్చన్నారు. తానే స్వయంగా కర్ణాటక ప్రభుత్వంతో కుంకీ ఏనుగుల విషయం మాట్లాడతానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.

# ఒకటో తేదీన 99 శాతం అవ్వాతాతలకు పెన్షన్ పంపిణీ



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక పెన్షన్లను ఒకటో తేదీ ఉదయమే పంపిణీ చేయనున్నారు. ఆగస్టు నెల 1వ తేదీ ఉదయం ఆరు గంటలకే పింఛన్ పంఫిణీ ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే సిబ్బందికి విధి విధానాలు, ముందుగాతీ సుకోవాల్సిన చర్యల గురించి ఆదేశాలు పంపించారు. పింఛన్ పంపిణీలో నిబంధనలను ఉల్లంఘించిన అధికారులపై కఠిన చర్యలు తప్పకుండా ఉంటాయని హెచ్చరికాలు జారీ చేశారు. ఇతర ప్రాంతాల్లో ఉండే పింఛన్ లబ్దిదారులంతా కూడా ఆగస్టు ఒకటో తేదీ నాటికి స్వగ్రామంలో అందుబాటులో ఉంటే మంచిదని అధికారులు సమాచారం పంపారు. సెర్ప్ సీఈఓ జీ వీరపాండియన్ ఉద్యోగులకు కీలక సూచనలు జారీ చేశారు. ఆగస్టు 1వ తేదీ ఉదయం ఆరు గంటల నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులంతా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించేయాలని ఆయన జారీ చేసిన ఆదేశాల్లో తెలిపారు. మొదటి రోజే 99 శాతం పంపిణీ పూర్తి కావాలని టార్గెట్ పెట్టుకున్నామని సాంకేతిక లోపం ఏదైనా వచ్చి పింఛన్ పంపిణీ ఆలస్యమైతే తర్వాత రోజు పూర్తి చేయాలన్నారు. గ్రామ , వార్డు సచివలాయాల వారీగా పెన్షన్ నిధులు అధికారుల ఖాతాల్లో ఇప్పటికే జమ చేశారు. ఆలస్యం లేకుండా ముందు రోజునే బ్యాంకుల నుంచి తీసుకోవాలని సూచించారు.పించన్ల పంపిణీని ప్రభుత్వం ప్రాధాన్యత అంశంగా తీసుకుంది. గతంలో వాలంటీర్లు పంపిణీ చేసేవారు. అనేక సమస్యలు వచ్చేవి. ఇప్పుడు వాలంటీర్లు లేకుండానే పంపిణీ చేస్తున్నారు.వాలంటీర్ వ్యవస్థ లేకపోయినా ఎటువంటి నష్టం ఉండదు అని చెప్పడానికే మొదటి నెల పించన్లు పంపిణీ చేశామని చంద్రబాబు స్వయంగా చెప్పారు. ఎన్నికల సమయంలో సచివాలయ ఉద్యోగులతో పంపిణీ చేయకుండా.. అనేక మంది వృద్ధులకు కారణమయ్యారని ఆరోపిస్తున్నారు. పింఛన్ల పంపిణీ విషయంలో కొత్త నిబంధనల ద్వారా ప్రతి లబ్దిదారు లాభపడతారు. పింఛన్ పక్కాగా అందుతుంది. అనర్హులైన లబ్దిదారులు వివరాలు బయటపడుతున్నాయి. గతంలో వైసీపీ నేతలు అర్హత లేకపోయినా పించన్లు తీసుకుని వాలంటీర్లతో కుమ్మక్కయి డబ్బులు దోచేసుకున్నారని అంటున్నారు. ఇలాంటి వారు మొదటి విడతలో కొంత మంది బయటపడ్డారు. ఈ సారి మరికొంత మంది బయటపడే అవకాశం ఉంది. మొత్తంగా ఏపీ వృద్ధుల పెన్షన్లు మాత్రం ప్రతి నెలా ఒకటో తేదీన పండుగల పంపిణీ చేస్తున్నారు. ఈ సారి కూడా ప్రతినిధులు పాల్గొనాలని చంద్రబాబు సూచించారు.

# తిరుమల : పాలకమండలిలో కూడా నిబద్ధతతో పనిచేసే వారే ఉండాలి



కొత్త ఈవో ఫోకస్ చేశారు. వ్యాపారులను పిలిచి నిబంధనలు ఏంటో అవి పాటించకుంటే పర్యవసనాలేంటో విశదీకరించారు. అవినీతి అధికారులపై వేటు పడటం మొదలైంది. నాణ్యతపై ఫోకస్ పెరిగింది. అంతేందుకు తిరుమల శ్రీవారి ప్రసాదాలకు సప్లై చేసే వస్తువుల నాణ్యత కూడా పెరిగింది. ఈవో భక్తులతో నేరుగా మాట్లాడుతున్నారు. సౌకర్యాల గురించి ఆరా తీస్తున్నారు. ఫలితంగా ఒక్కొక్కొటిగా మార్పులు కనిపి స్తున్నాయి. త్వరలో రాబోయే పాలకమండలిలో కూడా నిబద్ధతతో పనిచేసే వారే ఉంటారంటున్నారు. తిరుమలకు వచ్చే భక్తులకు సరసమైన ధరలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన మరియు రుచికరమైన ఆహారాన్ని అందించడమే టీటీడీ లక్ష్యమని ఈవో జె. శ్యామలరావు చెబుతున్నారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఫుడ్ సేఫ్టీ విభాగం, అన్నప్రసాదం సిబ్బందికి, పెద్ద మరియు జనతా క్యాంటీన్‌ల నిర్వాహకులకు త్వరలో శిక్షణ ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ సర్కార్ అధికారంలో ఉన్న ఐదేళ్లలో తిరుమల పవిత్రతకు భగం వాటిల్లింది. తిరుమలేశుని దర్శనానికి వచ్చే భక్తులకు జగన్ పాలనలో కనీస సౌకర్యాలు కూడా కరవయ్యాయి. అంతే కాకుండా తిరుమలేశు ని దర్శనాన్ని కూడా క్లిష్టతరం చేసేలా నిర్ణయాలు తీసుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులో కూడా రాజకీయాలు జొప్పించి తిరుమల పవిత్రతను మంటగలిపేలా కొండపై నానా రకాల అరాచకాలకూ పాల్పడ్డారు.దీంతో దేశ విదేశాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులు నానా ఇబ్బందులూ పడ్డారు. అన్న ప్రసాదం నాణ్యత నుంచి, కొండపై పరిశుభ్రత వరకూ ప్రతి విషయంలోనూ ప్రమాణాలకు తిలోదకాలిచ్చేశారు. తిరుమలకు భక్తులు రావద్దు అనే వరకూ జగన్ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం తెగించేసింది. భక్తుల రద్దీ అధికంగా ఉంది, సౌకర్యాలు కల్పించలేం. రద్దీ తగ్గే వరకూ భక్తులు తిరుమల యాత్రను వాయిదా వేసుకోవడం మేలు అని ప్రకటించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక కొండపై అన్యమత ప్రచారం, అన్యమతస్థులకు టీటీడీలో కొలువులు ఇలా అన్ని రకాలుగానూ నింబంధనలకు తిలోదకాలిచ్చేశారు. ఒకరిద్దరి కనుసన్నలలోనే తిరుమలలో అంతా జరిగేది. చివరాఖరికి తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా కూడా తిరుమలేశుడిని నల్లరాతితో పోల్చిన వ్యక్తినే నియమించారు.తిరుమలేశునికి భక్తులు సమర్పించిన కానుకల సొమ్మును కూడా తమ రాజకీయ అవసరాలకు వినియోగించుకోవడానికి వీలుగా నిర్ణయాలు తీసుకున్నారు. అయితే ఇప్పుడు తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమల ప్రక్షాళనపై ఫోకస్ పెట్టారు. ఏళ్ల తరబడి అక్కడే ఉంటూ కొండపై అరాచకాలన్నిటికీ ఊతం ఇచ్చిన ఈవో ధర్మారెడ్డికి ఉద్వాసన పలికారు. అలాగే ఆయనకు వంత పాడి అక్రమాలు, అన్యాయాలకు పాల్పడిన అధికారులనూ బదిలీ చేశారు. ధర్మారెడ్డి స్థానంలో వచ్చిన ఈవో శ్యామలరావు.. తిరుమల ప్రక్షాళనపై దృష్టి సారించారు.తిరుమల లడ్డూ నాణ్యత తగ్గిపోవడానికి కారణమేమిటి? క్యూలైన్లో భక్తులకు అందించే అన్న ప్రసాదాన్ని ఆపివేయడానికి కారణమేంటి? అలాగే వృద్ధులకు, తల్లులకు వెయిటింగ్ కంపార్టుమెంట్ లో తిరుమల తిరుపతి దేవస్థానం పాలు సరఫరా చేసే విధానానికి కూడా తిలోదకాలిచ్చేశారు.ఇలా గతంలో తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు గతంలో ఉన్న సౌకర్యాలన్నిటినీ ఆపివేశారు.కొత్తగా వచ్చిన ఈవో వీటిపై దృష్టి పెట్టారు. ముందుగా శుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చారు. నిత్యం ఆకస్మిక తనిఖీలు, రివ్యూలు, హెచ్చరికలతో పరిస్థితిని గాడిలోకి తీసుకువచ్చారు. ఫలితంగా టీటీడీలో మార్పు మొదలైంది.

## ఇది హిస్టారికల్ మెడల్... పారిస్ ఒలింపిక్స్ లో
# మను బాకర్ ఘనతపై ప్రధాని మోదీ స్పందన



ఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్ లో భారత్ కు తొలి పతకం లభించింది. అది కూడా చరిత్రలో నిలిచిపోయేలా పతకం దక్కింది. మహిళా షూటర్ మను బాకర్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ అంశంలో కాంస్యం సాధించింది. ఇప్పటివరకు ఒలింపిక్ మహిళల షూటింగ్ అంశంలో భారత్ కు లభించిన తొలి పతకం ఇదే. దీనిపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. మను బాకర్ సాధించిన కాంస్యం చారిత్రాత్మకమైన పతకం అని అభివర్ణించారు. "పారిస్ ఒలింపిక్స్ లో మొట్టమొదటి పతకం అందించావు... వెల్ డన్ మను బాకర్. కాంస్యం గెలిచినందుకు కంగ్రాచ్యులేషన్స్. ఈ పతకం ఎంతో ప్రత్యేకం... ఎందుకంటే ఒలింపిక్స్ లో ఇప్పటివరకు భారత్ కు షూటింగ్ కేటగిరిలో పతకం అందించిన తొలి మహిళగా మను బాకర్ అవతరించింది... నిజంగా ఇది అద్భుతమైన ఘనత" అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

## బాధ్యతా రాహిత్యమే
# ఆ మరణాలకు కారణం..

భద్రత లేని నిర్మాణం వల్ల సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని మండిపడ్డారు. మృతి చెందిన ముగ్గురు అభ్యర్థుల కుటుంబాలకు రాహుల్ సానుభూతి తెలిపారు. దీనిపై తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు.

సురక్షితంగా జీవించడం అందరి హక్కు

'ఢిల్లీలోని ఓ భవనం బేస్ మెంట్‌లోకి వరద నీరు చేరి.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ముగ్గురు విద్యార్థులు మృతి చెందడం దురదృష్టకరం. కొన్ని రోజుల క్రితం వర్షాల వల్ల కరెంట్ షాక్ కు గురై ఒక విద్యార్థి మృతి చెందాడు. ఇలాంటి ఘటనలు ప్రభుత్వ వ్యవస్థల వైఫల్యమే. సంస్థల బాధ్యతా రాహిత్యం వల్ల సాధారణ ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. సురక్షితంగా జీవించడం దేశంలోని ప్రతీ పౌరుడి హక్కు. దాన్ని అందించడం ప్రభుత్వాల బాధ్యత' అని రాహుల్ పేర్కొన్నారు.

## మీరు చేసిన ట్వీట్ చంద్రబాబు నుంచి వచ్చిందా?
# పక్క రాష్ట్రంలోని ఏజెంట్ నుంచా...?



అమరావతి: ప్రతిపక్ష హోదా ఇవ్వకుంటే అసెంబ్లీకి వెళ్లనని చెప్పే జగన్ ఎమ్మెల్యే పదవికి అర్హుడు కాదని.. వెంటనే రాజీనామా చేయాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేసిన విమర్శలపై వైసీపీ ఘాటుగా స్పందించింది. చంద్రబాబు ఏజెంటుగా రాజకీయాలు చేసేవారికి, ప్రజల తరఫున ప్రతి క్షణం ఆలోచించే వారికి మధ్య చాలా తేడా ఉంటుందని తెలిపింది. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా సుదీర్ఘ పోస్టు పెట్టింది. మీ మాటలు చూస్తే జగన్ మీద ద్వేషమే కనిపిస్తోంది తప్ప.. ప్రజా సమస్యలు ఎక్కడా కనిపించడం లేదని షర్మిలపై వైసీపీ పార్టీ మండిపడింది. ప్రతిపక్షంలో ఉండి మరో ప్రతిపక్షాన్ని తిడుతున్నారంటే చంద్రబాబుకు మద్దతు పలకడమే మీ అజెండా అని అర్థమవుతుందని విమర్శించింది. దివంగత నేత వైఎస్సార్ విగ్రహాలు కాల్చేస్తుంటే ఎప్పుడైనా నోరు విప్పారా అని ప్రశ్నించింది. పావురాల గుట్టలో పావుమైపోయాడని వైఎస్సార్ మరణాన్ని అవహేళన చేసిన వారితో మీరు కలిసి నడవడం లేదా అని మండిపడింది. తెలంగాణలో పుట్టా.. తెలంగాణలోనే ఉంటా అంటూ మాటలు చెప్పి.. అక్కడ నుంచి పారిపోయి ఇక్కడకు రాలేదా? అని షర్మిలను వైసీపీ ప్రశ్నించింది. మీకన్నా పిరికివాళ్లు.. మీకన్నా స్థిరత్వం లేనివాళ్లు.. మీకన్నా అహంకారులు.. మీకన్నా స్వార్థపరులు ఎవరైనా ఉంటారా అని నిలదీసింది. ఇంతకీ మీరు పోస్టు చేసిన ట్వీట్ చంద్రబాబు దగ్గర నుంచి వచ్చిందా? లేక పక్క రాష్ట్రంలో ఉన్న ఆయన ఏజెంటు దగ్గర నుంచి వచ్చిందా? అని నిలదీసింది.

### షర్మిల ఏమని విమర్శించారంటే..

వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మళ్లీ విరుచుపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతా అనడం జగన్ అజ్ఞానానికి నిదర్శనమని విమర్శించారు. సిగ్గు సిగ్గు.. ఇంతకుమించిన పిరికితనం, చేతకానితనం, అహకారం ఎక్కడ కనిపించవు, వినిపించవని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా జగన్‌పై విమర్శలు గుప్పించారు. మోసం చేయడం జగన్‌కు కొత్తేమీ కాదని వైఎస్ షర్మిల విమర్శించారు. మిమ్మల్ని ఎన్నుకుని అసెంబ్లీకి పంపిన ప్రజలను ఇలా వెర్రిగా, వింతగా మోసం చేయడం, ఓట్లు వేసిన ప్రజలను అవమానించడం మీకే చెల్లిందని అన్నారు. అసెంబ్లీకి వెళ్లకుండా ప్రజాస్వామ్యాన్ని హేళన చేయడం దివాళాకోరుతనమని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా గెలిచింది చట్టసభల్లో ప్రజల గొంతుక అవ్వడానికా, లేక మీడియా ముందు సొంత డబ్బా కొట్టుకోవడానికా అని జగన్‌పై షర్మిల మండిపడ్డారు. MLA అంటే Member of Legislative Assembly, not Member of Media Assembly అని వివరించారు. జగన్ఐదేళ్ల పాలన అంతా అవినీతి, దోపిడీ అని విమర్శించారు. రాష్ట్రా మీరు అప్పుల కుప్పగా చేసి పెట్టారని.. నిండు సభలో అధికార పక్షం శ్వేతపత్రాలు విడుదల చేస్తుంటే.. తాపీగా ప్యాలెస్‌లో కూర్చుని మీడియా మీట్‌లు పెట్టడానికి మిమ్మల్ని ప్రజలు ఎమ్మెల్యేను చేయలేదని స్పష్టం చేశారు. గత మీ పాలనపై విమర్శలకు అసెంబ్లీలో ఆన్‌రికార్డు సమాధానం ఇచ్చుకునే బాధ్యత మీది కాదా అని ప్రశ్నించారు. ప్రజలకు అన్యాయం జరిగితే అధికార పక్షాన్ని ఫ్లోర్ ఆఫ్ ది హౌస్‌లో ప్రశ్నించే బాధ్యత మీది కాదా అని నిలదీశారు. అసెంబ్లీకి వెళ్లనని చెప్పే మీరు, ప్రతిపక్ష హోదాకే కాదు ఎమ్మెల్యే హోదాకు కూడా అర్హులు కాదని అన్నారు. వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బడికి వెళ్లనని అనే పిల్లోడికి టీసీ ఇచ్చి ఇంటికి పంపిస్తారని.. ఆఫీసుకు వెళ్లనంటే పనిదొంగను వెంటనే పనిలో నుంచి పీకేస్తారని షర్మిల వివరించారు. అలాగే ప్రజా తీర్పును గౌరవించకుండా అసెంబ్లీకి వెళ్లనంటూ గౌరవ సభను అవమానించిన వాళ్లకు ఎమ్మెల్యేగా ఉండే అర్హత లేదని అన్నారు. ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వెళ్లనప్పుడు మీరు ఆఫ్రికా అడవులకు వెళ్తారో.. అంటార్కిటికా మంచులోకి పోతారో ఎవడికి కావాలని పేర్కొన్నారు. అప్పుడు అసెంబ్లీకి వెళ్లని జగన్ అండ్ కో తక్షణమే ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

### ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





నందిగామ **(గౌతమ్ న్యూస్):** ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఆదివారం మండలంలోని ముప్పాళ్ళ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శంకర కంటి ఆసుపత్రి, పెదకాకానీ, గుంటూరు మరియు భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, నందిగామ శ్రీ సత్యసాయి భజన మండలి, ముప్పాళ్ళ మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థల వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమం ప్రారంభించి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. పేదలు కంటి సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని, ఈ తరుణంలో ఆయా గ్రామాల ప్రజల అభ్యర్థన మేరకు ప్రత్యేక కంచి వైద్య శిబిరం ఉచితంగా ఏర్పాటు చేసి పిల్లలకు, పెద్దలకు మరియు వృద్ధులకు ఉచిత వైద్య సంప్రదింపులు ఇవ్వడం సంతోషకర విషయమన్నారు. కంటి చూపు లేని వారికి శస్త్ర చికిత్సలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉచిత కంటి వైద్య శిబిర నిర్వాహకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు



## శంషాబాద్ తొండుపల్లిలో బోనాల సంబరాలు ఆకట్టుకున్నాయి



శంషాబాద్ **(గౌతమ్ న్యూస్):** శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని తొండుపల్లి పట్టణంలో బోనాల పండుగ, కార్యక్రమాలతో సంబరాలు అంబరాన్నంటాయి. రిపోర్టర్ పోలపల్లి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో పోలపల్లి రమేష్ గౌడ్ కుటుంబ సభ్యులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రపంచంలోని నలుమూలలా బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయన్నారు. ఈ పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలుస్తోందన్నారు.అమ్మవారి దీవెనలతో అందరూ మంచిగా ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నారు. తద్వారా అమ్మవారి ఆశీర్వాదం కూడా అందరిపై ఉండాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పి రాములు గౌడ్. పి రమేష్ గౌడ్ .పి జగదీశ్వర్ గౌడ్. పి శ్రీనివాస్ గౌడ్. పి ప్రేమ్ గౌడ్. పీ మనోజ్ గౌడ్. అవినాష్ గౌడ్. పి సాయి చరణ్ గౌడ్. పి రితికేష్ గౌడ్. పి రోషన్ గౌడ్. పి నిహాల్ గౌడ్

### హైదారాబాద్ ప్రజాభవన్ లో పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు

## సీతక్కని కలిసి వినతిపత్రం అందజేసిన టిఎస్ ఎటిఎఫ్



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** ఈ రోజు హైదరాబాదులోని ప్రజాభవన్ లో ఆదివాసీ సంఘాలతో ఆదివాసీ సమస్యల పైన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు డా. సీతక్క అనసూయ సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి మరియు రాష్ట్ర నాయకత్వం ఈ సమావేశానికి హాజరై ఈ క్రింది ప్రతిపాదనలు చేయడం జరిగింది సమ్మక సారలమ్మ జాతర, ప్రపంచ ఆదివాసీ దినోత్సవం మరియు కొమరం భీమ్ వర్ధంతి పండుగలను గుర్తిస్తూ ప్రభుత్వం అధికారిక సెలవులను ప్రకటించాలి. వ షెడ్యూల్డు భూభాగంలోని మన్యం ప్రాంతాలలో అన్ని శాఖలలోని ఉద్యోగ ఉపాధ్యాయ నియామకాలను పదోన్నతులు స్థానిక ఆదివాసులతో భర్తీ చేసేలా జీ ఓ నెంబర్ 3కి చట్టబద్ధత కల్పించాలి. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖలో సూపర్ న్యుమరి పోస్టులలో పని చేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యులర్ పోస్టులలో సర్దుబాటు చేయాలి. సూపర్ న్యుమారి పోస్టులలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు కూడా పదోన్నతి కల్పించాలి. గిరిజన సంక్షేమ శాఖలో గ్రేడ్ 2 తెలుగు పండిట్, గ్రేడ్ 2హిందీ పండిడ్ మరియు పిఈటి పోస్టులను స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా అప్ గ్రేడ్ చేయాలి పదోన్నతి కల్పించాలి. కన్వర్టెట్ ఆశ్రమ పాఠశాలలో రెగ్యులర్ పోస్టులను మంజూరి చేయాలి. 2005 కి ముందు నుండి ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూములను సాగు చేయకుండా అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటున్నారని పోడు భూములకు సంబంధించిన అనేక సమస్యలకు పరిష్కారం చూపాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి, నాగేందర్ రావు, కుంజ కృష్ణ, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ భాస్కర్ రావు పాల్గొన్నారు.

## తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహంలో ఉన్న బియ్యంను ఆయిల్ ప్యాకెట్లను పరిశీలించిన

### అడిషనల్ కలెక్టర్ గౌతం రెడ్డి



మెట్ పల్లి **(గౌతమ్ న్యూస్):** పట్టణం లో ఆదివారం రోజు నా అడిషనల్ కలెక్టర్ గౌతం రెడ్డి మెట్పల్లి



తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల వసతిగృహం( కోర్టు ముందర) పరిశీలించారు సోషల్ వెల్ఫేర్ మేడం శ్రీలత ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు వసతి గృహంలో 48 మంది స్టూడెంట్ ఉన్నారని తెలిపినారు వసతి గృహంలో ఉన్న బియ్యం ను ఆయిల్ ప్యాకెట్లను పరిశీలించారు గదులను వాటర్ హ్యాండ్ బోర్ బాత్రూంలను పరిశీలించారు బాత్రూంలో ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని వసతిగృహం నిర్వాహణ బాగున్నదని కమిషనర్ మూడు రోజులకు ఒకసారి పరిశీలించాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్,..డి ఈ నాగేశ్వర రావు...ఎంపీడీవో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ ,నరసయ్య,అశోక్, నిజాం, నరేష్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు

# దేశంలో దారిద్ర్యయం, భిక్షాటన, పేదరికం!!

### స్వచ్ఛభారత్, వికసిత్ భారత్ సాధ్యమేనా!!

### స్వాతంత్ర దేశంలో కటిక దారిద్రం!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** స్వతంత్ర భారతదేశంలో దేశానికి స్వాతంత్ర సిద్ధించి 78 సంవత్సరాల కాలం గడిచినా కూడా నేటికీ ఈ దేశంలో తిండి గింజలు లేక పేదరికం, తోపాటు బిక్షగాల బిక్షాటన, కటిక దరిద్రంతో నేటికీ ప్రజలు చీకటి బతుకులు బతుకుతున్నారు, ఈ దేశాన్ని ఇంతకాలం పాలించిన గత పాలకులు ప్రస్తుతం వరుసగా ఈ దేశంలో మూడోసారి అధికారం లోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయాలు ,ఆదేశాలు హామీలు నీరుగారి పోతున్నాయి, భారతదేశం అన్ని రంగాల్లో ఈ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిన దేశంగా గొప్ప గొప్ప ప్రసంగాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పెద్దలు ఇప్పటికీ కూడా ఈ దేశంలో వీధులలో బిచ్చగాడు తమ తమ బిక్షాటన చేస్తూ జీవిస్తున్న సందర్భాలలో కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఈ దేశంలో బిక్షగాల బిక్షాటన నిలిపివేయాలని ఎవరు కూడా బిక్షగాలకు డబ్బుల రూపంలో సహాయం చేయకుండా తిను బండారాలు ఆహార పదార్థాలతో పాటు బట్టలు ఇతర వస్తువులు



అందించాలని ప్రభుత్వం ఇందుకోసం దేశవ్యాప్తంగా బిక్షగాల నిర్మూల కోసం చేస్తున్న కృషి ఎక్కడ కూడా ఫలించడం లేదు, బిక్షగాల నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయం మంచిదైనప్పటికీ అది ఆచరణలో అమలు చేయడం సాధ్యం కాదని పలువురు అంటున్నారు, దేశంలో రోజురోజుకు పెరుగుతున్న పేదరికం నిర్మూలించేందుకు ప్రభుత్వం పేదరిక నిర్మూల కింద బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం అనుకున్న మేర లక్ష్యాలను సాధించకపోవడం పేదరికం నిర్మించడానికి ప్రధానంగా ప్రభుత్వం దేశంలోని దారిద్రంతో బతుకుతున్న ప్రజలను గుర్తించి ,కూడు ,గూడు గుడ్డ ,వంటి వసతులు కల్పించాలని అప్పుడే పేదరికం రూపుమాపడం సాధ్యమవుతుందని పలువురు నిపుణులు అంటున్నారు, కేవలం ప్రభుత్వాలు ఊక దుంపుడు ఉపన్యాసాల పేరుతో నా బిక్షగాలను నిర్మూలించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం మొక్కుబడిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సబబు కాదని పలువురు ఆర్థిక నిపుణులు అంటున్నారు, అంతేకాక ఈ భారత దేశంలో స్వచ్ఛభారత్ పేరుతో నా 2014 సంవత్సరంలో అక్టోబర్ రెండున గాంధీ జయంతి రోజు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు ,ఈ కార్యక్రమం ద్వారా 4041 పట్టణాలలో 62 వేల కోట్ల రూపాయలతో ఈ కార్యక్రమాన్ని అటాహసంగా ప్రారంభించినప్పటికీ దేశంలో ఎక్కడా కూడా స్వచ్ఛభారత్ కార్యక్రమం సాక్షాత్తు





విఫలమైందని విమర్శలు వస్తున్నాయి, ఎక్కడ చూసినా దేశంలో మురికి కాలువలు, చెత్త చెదారం , మరుగుదొడ్లు లేక, గ్రామీణ ప్రాంతాలతో సైతం పట్టణ ప్రాంతాల్లో మురికివాడలో పేద ప్రజలు కాలం విల్లదిస్తూ సర్వరోగలకు గురవుతున్నారు, స్వచ్ఛ భారత్ పథకం ఈ విధంగా ఉన్నప్పటికీ మళ్లీ భారతీయ జనతా పార్టీ మూడోసారి కేంద్రంలో అధికారంలోకి రావడం కొత్త పాట పాడడం ప్రారంభించింది, 247 సంవత్సరం నాటికి వికసిత భారతదేశంగా తీర్చిదిద్దుతామని ప్రధానమంత్రి తో పాటు ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కూడా పార్లమెంటు బడ్జెట్ సమావేశాలలో ప్రసంగించారు, వికసిత్ భారతం ద్వారా ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలలో భారతదేశం ఒకటిగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం సంకల్పించిన ఈ బృహత్ప్ర కార్యక్రమం ఏ మేర సాధ్యమవుతుందని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు, దేశంలో కంపెనీలు, పరిశ్రమలు తమ తమ వంతుగా సహాయం అందిస్తే ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం వికసిత భారత్ పేరుతోన కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నప్పటికీ కూడా ఈ దేశంలో పేదరికం ప్రధాన సమస్యగా వెంటాడుతుంది, ప్రధానంగా పేదరిక నిర్మూలన పేదరికం ఈ దేశంలో పూర్తి స్థాయిలో అరికట్టినప్పుడే వికసిత భారత్, స్వచ్ఛభారత్, వంటి కేంద్ర ప్రభుత్వం పథకాలు అమలు అవుతాయని పలువురు రాజకీయ విశ్లేషకులు ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు, పథకాలు మాత్రం అమోఘ్యం ప్రయోజనం సూన్యమనే విధంగా ఈ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ ఇప్పటివరకు ఈ దేశ ప్రజలకు ఒరగబెట్టిన శూన్యమని దేశంలో కటిక దారిద్రయంతో పాటు, నిరుద్యోగ సమస్య, రైతు సమస్య వెంటాడుతుందని అయినా కూడా ప్రజా సమస్యలు గాలికి వదిలి కేంద్ర ప్రభుత్వం ప్రయోజనం లేని పథకాల పేరుతోనే కాలయాపన చేస్తుందని విమర్శలు వస్తున్నాయి, ఇప్పటివరకు అమలు చేసిన కేంద్ర ప్రభుత్వ పథకాలు ఏ మేర ప్రజలకు అందిన విషయాన్ని గమనించాలని ఆ పథకాల ద్వారా ప్రజలు ఏమాత్రం లబ్ధి పొందిన విషయం పట్ల పూర్తిస్థాయిలో విచారణ చేయాలని ప్రజల డిమాండ్



చేస్తున్నారు, ఉచిత పథకాలకు బిజెపి ప్రభుత్వం వ్యతిరేకమైనప్పటికీ కనీసం ప్రజల మౌలిక వసతులు ప్రజల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలను ఎందుకు ప్రవేశపెట్టలేదని వాటిని ఎందుకు ప్రజల అందించలేకపోతుందని ప్రజలు పదే పదే ఆరోపిస్తున్నారు, అయినా కేంద్రంలో ప్రజలు బిజెపి ప్రభుత్వానికి పట్టం కట్టడానికి ప్రధాన కారణం ఈ దేశ భవిష్యత్తు కోసం , రామ మందిర నిర్మాణం, ఈ దేశానికి పొంచి ఉన్న ఉగ్రవాదుల ముప్పు దేశ భద్రత కోసం దేశ ప్రజలు విద్యావంతులు విద్యార్థులు యువకులు అధిక మొత్తంలో భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గ చూపారు, ఇప్పటికైనా భారతీయ జనతా పార్టీ ఈ దేశంలో పేదరిక నిర్మూల కోసం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని బాలా కార్మికులు వీధులలో భిక్షాటన చేస్తూ జీవిస్తున్నారని ఈ విషయాలను పరిగణలోకి తీసుకొని శాశ్వత పరిష్కారం కోసం కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు,

# చిన్నారెడ్డి వర్గంలో అసంతృప్తి!!

### కార్యకర్తల పట్ల నిర్లక్ష్యం!!

### పార్టీ మారడానికి సమాలోచనలు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** వనపర్తి నియోజకవర్గం లోని అధికార కాంగ్రెస్ పార్టీలో గత అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటివరకు రాజకీయ అలజడి వర్గ పోరు ,ఆధిపత్య పోరు మధ్య కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు నలిగి నలిగి కుమిలి కుమిలి పోతున్న సందర్భంలో ఇప్పటికి కూడా కాంగ్రెస్ పార్టీలో ఇద్దరు



నాయకుల మధ్య అయోధ్య కుదరకపోవడంతో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ లో నిరుత్సాహం మొదలైంది, గతంలో చిన్నారెడ్డికి హటావో కాంగ్రెస్ బచావో అన్న నాయకులు ఇప్పుడు మాత్రం ఒకవైపు చిన్నారెడ్డి మరోవైపు మేఘారెడ్డి, ఇద్దరినీ అవసరాల కోసం వాడుకుంటూ చెక్కభజన చేస్తూ పదవులు పొందుతూ రాజకీయంగా స్వార్థపరంగా లబ్ధి పొందడానికి పనిచేస్తున్నారని కానీ చిన్నారెడ్డిని నమ్ముకుని ఇప్పటివరకు ఎక్కడ కూడా చెక్కు చెదరకుండా ఉన్న ఆయన నాయకత్వం పట్ల చిన్నారెడ్డి పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన అనుచర వర్గం ఆరోపణ చేస్తుంది, ఈ విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి తన అనుచర వర్గంతో పాటు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం చుట్టూ ముట్టి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ నిరంతరం ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఎప్పుడు ఫోన్ చేసినా కూడా సమాధానం చెప్పడం ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందంజలో ఉన్నారు, కానీ సీనియర్ నాయకుడు అన్ని తెలిసినప్పటికీ తన అనుచర వర్గాన్ని కార్యకర్తలను చిన్నారెడ్డిని నమ్ముకుని ఇప్పటివరకు పనిచేస్తున్న క్యాడర్ ను పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి, ముఖ్యంగా గోపాల్పేట కాంగ్రెస్ పార్టీలో ప్రధాన అనుచరులుగా ఉన్న నాయకులు తీవ్ర నిరాశలో పడిపోయారు. ఇదే విధంగా ఉంటే రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో చిన్నారెడ్డి క్యాడర్ నాయకత్వం పూర్తిగా కనుమరుగైపోయే ప్రమాదం ఉందని కూడా ఆయన అనుచర వర్గం బహిరంగంగా అంటున్నారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకునిగా గాంధీ కుటుంబంలో సభ్యుడిగా కాంగ్రెస్ వాదిగా ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చుకున్న సీనియర్ నాయకుడు సీనియర్ మాజీ మంత్రి ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి తన అనుచర వర్గాన్ని కార్యకర్తలను నాయకులను పట్టించుకోకుండా ఏకపక్షంగా గ్రామాలలో పర్యటిస్తూ కార్యకర్తలను కలుపుకొని పోవడం లేదని ఒంటెద్దు పోకడ పట్ల ఆయన అనుచరులు ఆవేదన చెందుతున్నారు, ఆయనను నమ్ముకుని ఇంతకాలం పనిచేస్తున్న నాయకులను కార్యకర్తలను పట్టించుకోవడం లేదని కూడా పలు సమావేశాలలో చర్చించుకున్నట్టు తెలిసింది, చిన్నారెడ్డి సొంత మండలం గోపాల్పేటలో గ్రామాలలోని కార్యకర్తలను పట్టించుకోని నాయకుడు అసమర్థత వల్ల ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాత్రం చిన్నారెడ్డి వర్గీల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తూ రాజకీయంగా ఎదగకుండా అనగా తొక్కుతున్నారని పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు,వనపర్తి లో కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి వర్గం మరొక పక్క జి చిన్నారెడ్డి, వర్గం నువ్వా నేనా అనే రీతిలో పోటీపడుతున్నప్పటికీ ఇటీవల వనపర్తి నియోజకవర్గం లో జరిగిన ప్రభుత్వ కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు సభలు సమావేశాలలో ఇద్దరు కూడా ఎడ మోహం పెడ మోహం పెట్టుకొని ప్రోటోకాల్ కు విరుద్ధంగా ఫ్లెక్సీల పైన, శిలాఫలకాల పైన తన పేరు లేదంటూ తనకు తెలువకుండా ఏ విధంగా ప్రారంభోత్సవం చేస్తారని ఒకపక్క ఎమ్మెల్యే మేఘా రెడ్డి చిన్నారెడ్డి చేసే కార్యక్రమాలను అడ్డుకట్ట వేస్తున్నారు, స్థానిక ఎమ్మెల్యేకు తెలవకుండా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ఏ విధంగా శంకుస్థాపనలో ప్రారంభోత్సవాలు చేస్తాడని ఎమ్మెల్యే ప్రతి విషయంలో అడ్డు పుల్ల వేయడం జరుగుతుంది, ఇటీవల నియోజకవర్గంలో ఇతర పార్టీలనుంచి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే తరఫున చేరిన నాయకులు ఎమ్మెల్యేను తప్పుదోవ పట్టిస్తూ చిన్నారెడ్డికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని పార్టీని నాశనం చేయడానికి ఇతర పార్టీల వారు కాంగ్రెస్ లో కండువా కప్పుకున్నారని చిన్నారెడ్డి వర్గీలు అంటున్నారు, మాజీమంత్రి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి సొంత మండలం గోపాల్పేట కాంగ్రెస్ లో ఇటీవల ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లో చేరిన నాయకులు రాజ్యమేలుతున్నారని గత 30 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పని చేసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను అవమాన పరుస్తూ ఎలాంటి ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనకుండా అవమానానికి గురి చేస్తున్నారని గోపాల్పేట మండలంలోని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తుంది, అంతేకాక ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధిష్టానం కాంగ్రెస్ పార్టీ టికెట్ చిన్నారెడ్డికి కేటాయించి ఆ తర్వాత కొన్ని కారణాలవల్ల టికెట్ రద్దు చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి మాజీ మంత్రి చిన్నారెడ్డిని తన రాజకీయ గురువుగా కూడా ప్రకటించారు, ఇలాంటి సందర్భంలో చిన్నారెడ్డికి ఇంత అవమానం జరిగిన కూడా ముఖ్యమంత్రి ఎందుకు స్పందించడం లేదని విమర్శలు కూడా వస్తున్నాయి, పదిమందికి చెప్పవలసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు తన అనుచర వర్గం పట్ల నిర్లక్ష్యం వహించడమే కాక రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ పెద్దలు మంత్రులు పార్లమెంటు సభ్యులను కలుపుకొని నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని చిన్నారెడ్డిని నమ్ముకొని ఇంత కాలం పని చేసిన కార్యకర్తలు నాయకులు రహస్యంగా చర్చించుకున్నట్లు తెలుస్తుంది, ఎమ్మెల్యే మాత్రం తన పంతం నెగ్గించుకోవడానికి ఆయన అనుచర వర్గాన్ని నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఆయన క్యాడర్ ను పూర్తిస్థాయిలో బలపితం చేస్తూ చిన్నారెడ్డిని లోలోపల రాజకీయ భూస్థాపితం చేయడానికి కంకణం కట్టుకొని పనిచేస్తున్నట్టు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తుంది, మొత్తం మీద వనపర్తి కాంగ్రెస్ లో చిన్నారెడ్డి వర్సెస్ మేఘా రెడ్డి మధ్య రాజకీయం రగులుతున్నప్పటికీ మళ్లీ ఇటీవల తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన వనపర్తి మండలంలోని పెద్దగూడెం గ్రామానికి చెందిన కొత్త కాపు శివసేనారెడ్డి తన రాజకీయ భవిష్యత్తు రాబోయే రోజుల్లో వనపర్తి నియోజకవర్గం లో ఉన్నట్లు ఇప్పటికే ఆయన వనపర్తి నియోజకవర్గంలో తనకంటూ ఒక క్యాడర్ ను బలోపేతం చేసుకుంటూ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా ఇటీవల వనపర్తి లో భారీ మొత్తంలో సన్మాన సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి తో పాటు ఆయన అనుచరులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు, ఈ సమావేశానికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి తో పాటు ఆయన అనుచర వర్గం క్యాడర్ హాజరు కాలేదు, ఇప్పటికైనా చిన్నారెడ్డి వనపర్తి లో తన క్యాడర్ ను పార్టీ ప్రతిష్టను నమ్ముకుని పనిచేసిన కార్యకర్తలను నాయకులను మరచిపోకుండా ఇప్పటికైనా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వరకు పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేసే దిశగా పనిచేయాలని లేనిపక్షంలో చిన్నారెడ్డి నమ్ముకొని పనిచేసిన వర్గీయులు బిజెపి ,టీఆర్ఎస్ ,పార్టీ వైపు మొగ్గు చూపుతున్నట్లు కొందరు చర్చించుకుంటున్నట్లు తెలుస్తుంది, అంతే కాక వచ్చే ఆగస్టు 5 నుంచి యువజన కాంగ్రెస్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఇప్పటికే వనపర్తి నియోజకవర్గం లో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవి రేసులో ఎమ్మెల్యే వర్గం నుంచి ఎనిమిది మంది నామినేషన్ వేయగా చిన్నారెడ్డి ఒకరు నామినేషన్ వేసినట్టు తెలిసింది, యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో వనపర్తి జిల్లాలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి వర్గం నుంచి చిన్నారెడ్డి వర్గం నుండి పోటీలో దిగుతున్నారు, యువజన కాంగ్రెస్ ఎన్నికల విషయంలో కూడా జి ,చిన్నారెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపడం లేదని యువజన కాంగ్రెస్ నాయకులు అంటున్నారు,

## రెడ్ అలర్ట్.... అడవులను జల్లెడ పడుతున్న పోలీసులు





ఏటూరు నాగారం (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: మావొయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో ఏటూరునాగారం అడవి ప్రాంతంలోనీ లింగపురం. గోతి కోయ గూడెంలో ఆదివారం విస్తృతంగా తనిఖీలు చేస్తూ అడవులనుజలడపడుతున్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించి వదిలేస్తున్నారు. గూడాలలో అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని అన్నారు. అనుమానస్పద కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే తమకు సమాచారం అందించాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గూడాలలో వారి ఆరోగ్య పరిస్థితి. సౌకర్యాలు. పిల్లలకు విద్య పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గూడాలలో వృద్ధులు గర్భిణీ స్త్రీలు ఉన్నట్లయితే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిల వద్ద వాహన తనిఖీ చేపట్టారు. వాహనాల ధ్రువీకరణ పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్, ప్రతి ఒక్క ద్విచక్ర వాహన దారుడు ఎలిమెంట్ ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం. ఎస్సై తాజుద్దీన్, రెండవ ఎస్సై రమేష్ సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.



# విలువ కోల్పోతున్న ఉపాధ్యాయ వృత్తి

### ఒకప్పుడు ఉపాధ్యాయుడు అంటే సమాజంలో ఎనలేని గౌరవం

### పి. వెంకటేశ్వర్లు ఆంగ్ల ఉపాధ్యాయులు

మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్): ప్రస్తుతం ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది దీనికి అనేక కారణాలు ఉన్నాయి. ఉపాధ్యాయుడంటే పూచికపుల్లతో సమానం అయిపోయింది, కూరలో కరివేపాకు లాగా ఏరిపారేస్తున్నారు. ఉపాధ్యాయులపై వృత్తిపరమైన ఒత్తిడితో పాటు, అతి చిన్న సాకులతో షోకాజులు అందిస్తున్నారు. ఇలాంటి వార్తలు నిత్యం మనం పేపర్లో, వాట్సాప్ లో చూస్తున్నాం. ఇలా వచ్చిన వార్తలు మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం అవుతూ ఉపాధ్యాయుల గౌరవాన్ని తగ్గిస్తున్నాయి. నిజానికి ఏ ఉపాధ్యాయుడు విద్యార్థులు ఇబ్బంది పెట్టాలని చూడడు. విద్యార్థికి క్రమశిక్షణ ఉండాలని అతడు అభివృద్ధిలోకి రావాలని కోరుకుంటాడు. ఈ క్రమంలో మొదటగా సూచనలు చేస్తాడు, ఆ తర్వాత కొంత మందలిస్తాడు. ఈ రెండు పరిస్థితులలో విద్యార్థి స్పందించినప్పుడు కొన్ని కఠిన చర్యలకు దిగవలసి వస్తుంది. ఇది కేవలం విద్యార్థి సంక్షేమం, అభివృద్ధి కొరకు చేసేటటువంటి పని మాత్రమే. ఇందులో విద్యార్థిని ఇబ్బంది పెట్టాలని దురుద్దేశం ఏ ఉపాధ్యాయునికి ఉండదు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులను డ్రెస్ వేసుకరాకపోయినా, హెూం వర్క్ చేయకపోయినా, తన ఇష్టా రీతిలో హెయిర్ స్టైల్ చేయించుకున్న, సరియైన డ్రెస్సింగ్ విధానం లేకపోయినా, తరగతి గదిలో క్రమశిక్షణ పాటించకపోయినా పాఠశాలకు లేటుగా వస్తున్న మందలించే పరిస్థితులు లేవు. ఏ ఉపాధ్యాయుడైన తన విద్యార్థిలో క్రమశిక్షణ లేకుండా పోతుందని భావించినప్పుడు కొంత మందలిస్తాడు. లేదా విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేస్తాడు. ప్రస్తుత పరిస్థితుల్లో తల్లిదండ్రులకు



సమాచారం ఇచ్చినప్పటికీ విద్యార్థుల్లో మార్పు రావడం లేదు పైగా తల్లిదండ్రుల సపోర్టు విద్యార్థులకు ఎక్కువగా ఉంటుంది. ప్రతి చిన్న విషయానికి పాఠశాలకు రావడం విద్యార్థి ముందే ఉపాధ్యాయులతో గొడవకు దిగడం మామూలైపోయింది. ఇలాంటి పరిస్థితులు మారాలి, ఉపాధ్యాయుని గౌరవం పెరగాలి, సమాజంలో ఎప్పుడైతే ఉపాధ్యాయుడు చేసే పనులు తమ పిల్లల అభివృద్ధి కోసం అని తల్లిదండ్రులు భావిస్తారో, అప్పుడు ఆ పిల్లలలో అభివృద్ధి ఉంటుంది. అలాంటి పిల్లలు ఉన్నత స్థాయికి వెళ్తారు. సమాజం పట్ల గౌరవభావాన్ని పెంపొందించుకుంటారు. ఇలా ఉన్నత స్థాయికి ఎదిగిన పిల్లలు ఆ తర్వాత తమ ఉపాధ్యాయులను కలిసి వారిని గౌరవంగా సత్కరించుకున్నటువంటి సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఉపాధ్యాయ వృత్తిలో సమయపాలన, ఖచ్చిత్వం, క్రమశిక్షణ, నిజాయితీ ఉంటుంది. పాఠశాలలో ఉన్నంత సేపు కాకుండా ఇంటికి వచ్చిన తర్వాత కూడా విద్యార్థి అభివృద్ధి కోసం ప్రణాళికలు తయారు చేసే ఉపాధ్యాయులు ఎంతో మంది ఉన్నారు. ఒక పాఠశాలలో ఏదైనా సంఘటన జరిగినప్పుడు అక్కడ ఉపాధ్యాయుని చులకన చేసి విధుల నుండి సస్పెండ్ చేసినట్లయితే ఆ పాఠశాల విద్యార్థులలో క్రమశిక్షణ మారింతగా తప్పుతుంది. క్రమశిక్షణ చర్యలు తీసుకునే ముందు కేవలం ఉపాధ్యాయిన్ని ముందు వరుసలో ఉంచకుండా విద్యార్థులను కూడా మందలించవలసిన అవసరం ఉన్నది. ఇక ఉపాధ్యాయులు కూడా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విద్యార్థి ని మందలించవలసిన పరిస్థితి వచ్చినప్పుడు వారి తల్లిదండ్రులకు సమాచారం చేరవేసి పాఠశాలకు పిలిపించాలి. వారితో సున్నితంగా మాట్లాడి విద్యార్థి మరియు తల్లిదండ్రుల ప్రవర్తనలో మార్పు తీసుకువచ్చే ప్రయత్నం చేయాలి. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల అలవాట్లు, వారి ప్రవర్తన విధానం గమనిస్తూ ఉండాలి. క్రమశిక్షణ అలవాట్లు సరిగా లేని విద్యార్థి కచ్చితంగా తరగతి గదిలో పాఠ్యాంశాలు నేర్చుకునే పరిస్థితిలో ఉండడు. అతని ప్రవర్తన విధానం సరిగ్గా ఉండదు. పిల్లల అలవాట్లే వారి క్రమశిక్షణకు మరియు వారి విద్యాభివృద్ధికి మూల స్తంభాలు. ఈ విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలి. ఎప్పటికప్పుడు పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిలో మార్పులు తీసుకువచ్చే ప్రయత్నం చేయాలి. లేనట్లయితే పిల్లలు మీ చేతినుండి జారిపోతారు. భవిష్యత్తులో మిమ్మల్ని పోషించే పరిస్థితుల్లో కూడా ఉండరు, కాబట్టి తల్లిదండ్రులు విద్యార్థులకు నైతిక విలువలను నేర్పాల్సిన అవసరం ఉన్నది. ఇలాంటి సంఘటన జరిగినప్పుడు ఉపాధ్యాయులంతా స్పందించాల్సిన అవసరం ఉన్నది. ఇక మన ఉపాధ్యాయ లోకం కూడా పాఠశాలల్లో చాలా జాగ్రత్తగా మసులుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీచేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

### ప్రజలు అధికారులకు సహకరించాలి.



ఏటూరునాగారం (ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీచేయాలని, వర్షాలు, వరదల పట్ల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షం వల్ల, ఎగువ కురుస్తున్న వర్షాలకు గోదావరి హై లెవెల్ కు పెరుగుతూ తగ్గుతున్నదని అన్నారు. జిల్లాలో లోతట్టు గ్రామాల ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేస్తూ,శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి, సమీప బంధువు ల దగ్గరికి, పునరావాస కేంద్రాల్లోకి, పంపడం జరుగుతుందని, అదేవిధంగా మంగపేట మండలం బ్రహ్మణపల్లి గ్రామ పంచాయతి పేరకులకుంట హ్యాబిటేషన్, పాండ్ర వెంకటరమణ, భర్త మల్లేశం, గృహము శిథిలావస్థ లో ఉన్న విషయం గ్రహించి మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శి ముందస్తు గా ఇంట్లో ఉన్నవారిని, ఇంటిలో ఉన్న విలువైన సామాగ్రిని తేది.25/07/2024 న సంబంధిత బంధువుల ఇంటి కి తరలించడం జరిగినదని, తేది 27.07.2024న అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో ఆ ఇంటి గోడ కూలీ పోయినదని అధికారుల సూచనల ప్రకారం ముందస్తుగా ఇంటి నుండి తరలి వచ్చినందున ఎటువంటి ప్రాణ నష్టం గాని ఆస్తి నష్టం గాని జరగలేదని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంత ప్రజలు స్వచ్ఛందంగా శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేసి అధికారులకు సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్. 6309842395. ల్యాండ్ లైన్ నెంబర్ 08717-293246 లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# సంక్షేమ హాస్టళ్ళసమస్యలను పరిష్కరించాలి

### హాస్టల్ లో సర్వే లో కెవిపిఎస్

### జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య

మరిపెడ (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లామరిపెడ మండలంలో ఉన్న పలు సంక్షేమ హాస్టల్ ల్లో పేర్కపోయిన పలు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మరిపెడ పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలుసుకున్నారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సర్వే



నిర్వహించారు. ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారంగా హాస్టల్లోఅమలు కావటం లేదని విద్యార్థులు మా సర్వేలో వెల్లడించినట్లు తెలిపారు. హాస్టల్లో 15 మరుగుదొడ్లు ఉండగా అందులో ఏదీ సక్రమంగా పనిచేయటం లేదని, నిరుపయోగంగా ఉన్నాయని , వాటిని రిపేర్ చేసి వినియోగంలోకి తేవాలని విద్యార్థులు కోరారు.ప్రతి ఆదివారం విద్యార్థికి 150 గ్రాముల చికెను పెట్టవలసింది ఉండగా, కేవలం మూడు ముక్కలు వేసి వార్డెన్లు దులుపుకుంటున్నారని విద్యార్థులు మా దృష్టికి తీసుకొచ్చినట్లు



లచ్చయ్య ఆరోపించారు. త్రాగే నీరు, రోజువారీగా వాడే వాటర్ లో శుభ్రంగా లేవని ట్యాంకులలో నాచు పెరిగిపోయిందన్నారు. దీంతోవిద్యార్థులకు దురద, గజ్జి తో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చారు. హాస్టల్ కు ప్రతివారం హెల్త్ క్యాంపులు నిర్వహించాల్సి ఉండగా, ఒక్కసారి కూడా రాలేదని తెలిపారు.అంతేగాక సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల వినోదాలకు, విద్యకు, సంస్కృతి సంప్రదాయాలకు దూరం చేస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్లో గ్రంథాలయాన్ని నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఉన్నప్పటికీ దానిని అమలు చేయడం లేదని లచ్చయ్య తెలిపారు. పిల్లలకు రావలసిన నోటుబుక్స్, బట్టలు, బెడ్ షీట్, ప్లేట్లు, గ్లాసులు, కొత్త విద్యార్థులకు ఇవ్వలేదని వారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చెబుతున్న దానికి విద్యార్థులకు ఇస్తున్న దానికి పొంతనలేదని లేదని విమర్శించారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన సభ్యుల బిల్లులు ఇంతవరకు ఇవ్వలేదని, గత సంవత్సరం మొత్తంలో కేవలం 125 రూపాయల సోబిల్లులు ఇచ్చినట్లువిద్యార్థులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంక్షేమ హాస్టల్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనియెడల విద్యార్థులందరితో ఉద్యమానికి శ్రీకారం చుడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మరిపెడ పట్టణ నాయకులు గంగుల వెంకటేష్, పత్తిపాటి వినయ్, బాష్పంగు వికాస్, తదితరులు పాల్గొన్నారు.

#### -కెవిపిఎస్ నూతన కమిటీ ఎన్నిక...!

సాంఘిక సంక్షసంక్షేమ హాస్టల్ బాలుర వసతి గృహంలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భూక్య వీరేందర్ నాయక్, ఉపాధ్యక్షులుగా వాంకుడోత్ హరికిషన్, కార్యదర్శిగా జరుపుల గణేష్, సహాయ కార్యదర్శిగా అజ్మీర సంతోష్, కోశాధికారిగా మున్సిపాలిటీ పట్టణానికి చెందిన జాటోత్ జగన్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులుగా 20 మంది ఉన్నారు.

## ఖమ్మం బిషప్ ( పీఠాధిపతి) సగిలి ప్రకాష్ తండ్రి కి స్వాగతం పలికిన ఆర్.సి. ఎం చర్చి సభ్యులు





ఈ రోజు టేకులపల్లి(గౌతమ్ న్యూస్): మండలం సులానగర్ గ్రామంలోని ఆర్.సి.యం చర్చి కి ఖమ్మం బిషప్ (పీఠాధిపతి ) గా శ్రీశ్రీశ్రీ సగిలి ప్రకాష్ తండ్రి నూతనంగా నియమితులై.. తొలిసారిగా సులానగర్ ఆర్.సి.యం చర్చి కి రాగ వారికి సులానగర్ చర్చి ఫాదర్ తుంపాటి అగస్టిన్ ఆధ్వర్యంలో కొయ్యగూడెం, మాలపల్లి, ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఘనంగా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిన్నారులు నృత్యం చేస్తూ, పాటలు పాడుతూ, పూలు చల్లుతూ అలరించారు. బిషప్ శ్రీశ్రీశ్రీ సగలి ప్రకాష్ తండ్రి ఆలయంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.బిషప్ ని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు గజమాలతో శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఫాదర్ అల్లం జాజిరెడ్డి, విజయ్, సిస్టర్లు రోస్లిన్, శాంత కుమారి, రాజమ్మ, గ్రేసీ ఝాన్సీ, పంతులు చింతమల్ల రాములు, కర్లపూడి బాబురావు, సంఘ పెద్దలు యువకులు, పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న భాగ్యరాజ్ దంపతులు...



మెదక్, (గౌతమ్ న్యూస్): తూప్రాన్ లోని శ్రీ శ్రీ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి జాతరను అత్యంత వైభవోపేతంగా తూప్రాన్ మున్సిపల్ పరిధిలో అమ్మవారి దర్శనం చేసుకున్న చేగుంట మండలం చందాయిపేట తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ దంపతులు కుటుంబ సమేతంగా దర్శనంచేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్ మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపల్ పరిధిలో పట్టణ ప్రజలు అందరూ అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతోని పాడిపంటలతోని సుఖ సంతోషాలతో, అమ్మదాయతోని చల్లగా ఉండాలని కోరుకుంటూ తూప్రాన్ మున్సిపల్ పట్టణ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఈనెల 29న బోనాల పండుగ దృశ్య సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం కలెక్టరేట్ : ఈనెల 29వ తేదీ సోమవారం బోనాల పండుగ ప్రభుత్వ సెలవు అయినందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. సెలవు కాబట్టి అధికారులు అందుబాటులో ఉండరని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి కలెక్టరేట్ కు రావొద్దని కలెక్టర్ పేర్కొన్నారు.

## సాహిత్యం సమాజ హితం కోరుతుంది !!




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): సాహిత్యం సమాజ హితాన్ని సామాజిక ప్రయోజనాన్ని కోరుతుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి పట్టణం లోని యాదవ సంఘ భవనంలో ప్రముఖ కవి రచయిత నాగవరం బాల్ రాం రచించిన రిఫ్లెక్షన్స్ పుస్తకావిష్కరణ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పుస్తకావిష్కరణ చేసి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహిత్యం ఒక దేశ సంస్కృతిని ప్రతిబింబింపజేయడమే గాక మానసిక వికాసం, పరిణితిని కలిగిస్తుందని వివరించారు. నాగవరం బాల్ రాం గత యాభై ఏళ్లు తమ సాహిత్య జీవితంలో మనిషికి సమాజానికి సంబంధించిన అనేక అంశాలను వివిధ కోణాలలో విశ్లేషించి కవితలు రాశారని అన్నారు.సమాజంలో వివాదాలు, వివక్షలు లేకుండా ప్రశాంతంగా ఉండేలా మనిషి ఎదగాలనేది ఆయన ఆకాంక్షగ నిరంజన్ రెడ్డి తెలిపారు. మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత జీవితంలోనూ సాహిత్య జీవితంలోనూ నాగవరం బాల్ రాం అజాత శత్రువుగా ముందుకు సాగుతున్నారని కొనియాడారు.రిఫ్లెక్షన్స్ కవితలు నేటి తరం చదవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అందుకుకు ఆ పుస్తకాలు జిల్లాలోని ప్రతి పాఠశాలకు అందజేసేలా తాను ఆర్థిక సాయం అందజేస్తానని అన్నారు. నిర్వాహకులు కవి, రచయిత బాల్ రాం ను శాలువా పూలమాల జ్ఞాపికలతో సన్మానించారు.అతిథులుగా సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు లక్ష్మయ్య ప్రముఖ వైద్యులు డా భూపెష్ కుమార్,సుజాతమ్మ కిరణ్ కుమార్,సత్తార్,చిన్న రాములు, కౌన్సిలర్స్ వాకిటి శ్రీధర్,నాగన్న,గులాం ఖాదర్ సాహితీ వేత్తలు కోట్ల వెంకటేశ్వర రెడ్డి వనపట్ల సుబ్బయ్య, డా.వీరయ్య బైరోజు చంద్ర శేఖర్,నారాయణ రెడ్డి, బందారు శ్రీనివాసులు,వహీద్ ఖాన్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



## రేపు బోడు సెంటరులో దివ్యాంగులకు ఉచిత బస్ పాసుల శిభిరం ఏర్పాటు



టేకులపల్లి,(గౌతమ్ న్యూస్): టేకులపల్లి బోడు సెంటరులో మండలంలోని దివ్యాంగులకు ఉచిత బస్ పాసుల శిభిరం ఏర్పాటు చేయనున్నట్లు కొత్తగూడెం డిపో మేనేజర్ మలగం దేవేందర్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిభిరం సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. అర్హులైన దివ్యాంగులు సదరం ధ్రువీకరణ పత్రం జిరాక్స్, ఆధార్ ధ్రువీకరణ పత్రం జిరాక్స్, ఒక ఫోటో, ఆన్లైన్ ఛార్జీ కొరకు యాభై రూపాయలు వారి వెంట తీసుకురావాలని ఈ శిభిరం నిర్వాహకులు ఇసనపల్లి శామ్యూల్, బి నరేందర్ కుమార్ తెలిపారు. ఈ వికలాంగుల బస్ పాస్ తో తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్, డీలక్స్ బస్సులలో 50% రాయితీ ఛార్జీతో రాష్ట్రమంతా తిరగవచ్చని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని టేకులపల్లి మండలంలో ఉన్న వికలాంగులు అందరూ ఉపయోగించుకోగలరని వారు ఈ సందర్భంగా కోరారు.

## ట్రైకార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ ని సన్మానం చేసిన కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి భూక్యా బాలు నాయక్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి పులమాలతో ఘన సన్మానం చేసిన ప్రముఖ సామాజికవేత్త కాంగ్రెస్ పార్టీ జిల్లా అదికార ప్రతినిధి అందరివాడు భూక్యా బాలు నాయక్ మాట్లాడుతూ బెల్లన్న లంబాడ హక్కుల పోరాట సమితి అనే సంస్థను ఏర్పాటు చేసి ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం రాజీనామా చేసి లంబాడా గిరిజన ప్రజల అభిన్యుతి కొరకై రాజీలేని పోరాటం చేసి మన తండాలో మన రాజ్యం అనే నినాదంతో గత ఇరవై ఆరు సంవత్సరాల పోరాట ఫలితంగా తాండలు, గ్రామ పంచాయితిలుగా తీర్చి దిద్దబడ్డయని, గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి వీరి కృషీ అమోఘం అని తేలిపారు. వీరి సేవలను కాంగ్రెస్ పార్టి హైకమాండ్ మరియు గౌరవ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉన్నతమైన రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ గా పదవిని ఇచ్చి గౌరవించింది అన్నారు. అదేవిదంగా బెల్లన్న భవిష్యలో ఉన్నత శిఖరాలకు చెరలని వారి కుటుంబ సభ్యులతో నిండునూరెండ్లు చల్లగ ఉండాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో టెస్ట రాష్ట్ర అధ్యక్షులు బాదవత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్రనాయకులు ప్రముఖ వ్యాపారవేత్త బిల్డర్ బాదవత్ రమేష్, టీచర్ యూనియన్ నాయకులు భూక్యా సోమ్లు నాయక్, యల్.హెచ్. పి.ఎస్ నాయకులు భిక్షపతి నాయక్, గుగులోతు వేణుగోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యులు గా బరిగెల భూపేష్ ఎన్నిక

### ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జములయ్య, నరాటీ ప్రసాద్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యుడిగా బరిగెల భూపేష్ ని కొత్తగూడెం కేంద్రం గా జిల్లా ఏఐటీయూసీ నుండి ఎంపిక చేస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బరిగెల భూపేష్ మాట్లాడుతూ జిల్లా కమిటీలో నన్ను ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఏఐటియుసి 1920, అక్టోబర్ 31న భారతదేశంలో మొట్టమొదటి కార్మిక సంఘం అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

## బాధ్యతతో పని చేస్తేనే ప్రజా సమస్యలకు పరిష్కారం

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : అధికారులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు బాధ్యతతో, సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ప్రభుత్వ సేవలపట్ల ప్రజల్లో విశ్వాసం కలుగుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం క్లబ్బులో జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జెడ్పిచైర్ పర్సన్ కె చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు, సమస్యలు పరిష్కరించేందుకు సమిష్టిగా కృషిచేయాల్సిన భాద్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖా, మున్సిపల్, గ్రామపంచాయతి శాఖల పారిశుధ్య విభాగాలు, అటవీశాఖలు కీలకమైనవని ఈ శాఖలు ప్రజాక్షేత్రంలో ఉండేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సీతారామ ప్రాజెక్టు డిజైన్ మార్చడం ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీటి అవసరాలు తీరతాయనే విషయాన్ని పలుమార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసికెళ్ళానని, ఈ విషయంలో వెనక్కుతగ్గేదిలేదన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే పరిస్థితులు ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ అప్రమథంగా ఉండాలని, పోడు భూముల విషయంలో అటవీశాఖ సంయమనం పాటించాల్సివుందన్నారు. మున్సిపల్, జిపి శాఖలు పారిశుద్ధ్యంపై ప్రత్యేక ధ్రుష్టి సారించాలని సూచించారు. అనంతరం పాలక మండలి సభ్యులు కూనంనేని నీ శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పలుశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మొదటిసారి జిల్లాకు వచ్చిన సందర్భంగా ఘన సత్కారం చేసిన మానుకోట జిల్లా నాయకులు, ప్రజలు





మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ గా నియమికులైన తర్వాత మొదటిసారి మహబూబాబాద్ జిల్లాకు వచ్చిన లంబాడి జాతి ముద్దుబిడ్డ, లంబాడి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు, ఆదివాసి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు, డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి, సన్మానించిన, గూగులోత్ రాములు నాయక్ తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడియా రాము నాయక్, జిల్లా అధ్యక్షులు తేజావత్ రవి, జిల్లా కోశాధికారి తేజావత్ ప్రమోద్, అంగోత్ చందూలాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి చెన్నూరు విజయలక్ష్మి, కళావతి, సేవాలాల్ సేన చిన్నగూడూరు మండల అధ్యక్షుడు బాదవత్ సురేష్ నాయక్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బానోత్ పవన్, టౌన్ ఉపాధ్యక్షుడు బట్టు దేవ్ సింగ్, 26 వార్డు వార్డు అధ్యక్షులు బండి వెంకన్న, ప్రముఖ న్యాయవాది బాధ్యత మోహన్, సురేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉన్నారు.

## రామవరం లోని 8 వ వార్డులో రజక సంఘం ఆధ్వర్యంలో మడేల్ అయ్యా స్వామి ఆలయంలో

పూజలు నిర్వహించిన 8వ వార్డు కౌన్సిలర్ కంచర్ల జములయ్య రజక సంఘం నాయకులు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రామవరం పట్టణం పంజాబ్ గడ్డ 8వ వార్డులో రజక సంఘం సోదరుల ఆరాధ దైవంగా కొలిచే మడేల్ అయ్యా స్వామి ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న 8 వ వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య మరియు రజక సంగం నాయకులు భద్రయ్య, రమేష్ ,అంజి, గణేష్, వీరభద్రం, యాకయ్య, శ్రీనివాస్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కంబాల పల్లి గ్రామంలో బిగ్ న్యూస్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి.

ఎమ్మెల్యే కోరం కనకయ్య.



బయ్యారం(గౌతమ్ న్యూస్): సీజనల్ వ్యాధుల పట్ల బయ్యారం మండల ప్రజలు పరిశుభ్రత పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు.ఆదివారం మండలంలోని కంబాలపల్లి పంచాయతీ పరిధిలో బిగ్ న్యూస్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ ను గార్ల బయ్యారం బిగ్ న్యూస్ ప్రతినిధి పిల్లల నర్సింహారావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో మన ఇంటి చుట్టూ పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సీజనల్ వచ్చే వ్యాధుల పట్ల వైద్యులను సంప్రదించి వైద్యం తీసుకోవాలని, గ్రామాలలో నాటు వైద్యం వద్దకు వెళ్లకుండా వైద్యుల వద్ద వైద్యం తీసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆకాంక్షించారు.గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వారి ఆరోగ్య సమస్యలను పరీక్షించుకున్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు,ఆశా వర్కర్లు,ఇతర మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం నిండు గర్భవతి మృతి

### మరణించిన గర్భవతికి చికిత్స అందించిన డాక్టర్లు!! ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యమే గర్భవతి మృతికి కారణం!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ప్రైవేట్ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్ల నిండు గర్భవతి ప్రాణాన్ని బలి తీశారు, వనపర్తి జిల్లా పరిధిలోని పెబ్బేరు మండల కేంద్రంలో కొల్లాపూర్



కర్నూల్ వెళ్లే చౌరస్తా సమీపంలో గల ఒక ప్రైవేటు ఆసుపత్రి లో వైద్యం చేయవలసిన బాధ్యత గల గైనకాలజిస్టుల నిర్లక్ష్యం మూలంగా ఆసుపత్రిలో వైద్యంపై అవగాహన లేని సిబ్బంది వైద్యం చేయడం వల్ల గర్భవతి మృతి చెందినట్లు మృతురాలి కుటుంబ సభ్యులు బంధువులు ఆరోపించారు, చిన్నంబాయి మండలం పెద్ద దగడ గ్రామానికి చెందిన పుష్పలత వయసు 20 సంవత్సరాలు ఆమె స్వగ్రామం శ్రీరంగాపురం మండలం నాగసాని పల్లె గ్రామం గత కొన్ని నెలల క్రితం వివాహం అయిన పుష్పలత ప్రస్తుతం నాలుగు నెలల గర్భవతి గత నాలుగు నెలల నుంచి అదే ఆసుపత్రిలో ఆమె నెల వైద్య పరీక్షలు చేయించుకుంటుందని గత మూడు రోజుల నుంచి కడుపులో తీవ్రమైన నొప్పి రావడంతో ఆమె అదే ఆసుపత్రిలో చికిత్స కోసం వెళ్లగా అక్కడ డాక్టర్లు నిర్లక్ష్యంగా వైద్యం అందించడం వల్ల ఆమె శనివారం ఉదయం తెల్లవారుజామున మూడు గంటల సమయంలోనే ఆసుపత్రిలో ప్రాణాలు వదిలిపెట్టినప్పటికీ తప్పును కప్పిపుచ్చుకోవడానికి డాక్టర్లు మరణించిన గర్భవతిని తూతూ మంత్రంగా చికిత్స చేసినట్లు నటించి వెంటనే కర్నూల్ ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు, కర్నూల్ లోని కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స కోసం వెళ్లగా అక్కడి డాక్టర్లు పుష్పలత అనే గర్భవతి అప్పటికే మరణించిందని డాక్టర్లు చెప్పడంతో కుటుంబ సభ్యులు కంగుతిని లబోదిబోమని బోరన విలపించారు, మరణించిన గర్భవతికి కర్నూల్లోని ప్రభుత్వ ఆసుపత్రిలో శవ



పంచనామ నిర్వహించి డాక్టర్లు ఆమె కడుపులో రెండు గర్భసంచులు ఉన్నాయని అందులో ఒక గర్భసంచి మూత్రపిండాలపై ఒత్తిడి పడిందని అందువలన ఈమె మరణించిందని పోస్టుమార్టం రిపోర్ట్ లో పేర్కొన్నారు, కానీ పెబ్బేరు మండల కేంద్రంలో గల ప్రైవేట్ ఆస్పత్రిలో గత నాలుగు నెలల నుంచి చికిత్స తీసుకుంటున్నప్పటికీ సంబంధిత డాక్టర్లు రెండు గర్భసంచులు ఉన్న సంగతి ఎందుకు బయట పెట్టలేదని ఎందుకు తెలపలేదని స్కానింగ్ రిపోర్ట్ లు చూసి కూడా డాక్టర్లు గర్భసంచుల విషయం బయట పెట్టకపోవడం పట్ల ఆమె కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తల్లిదండ్రులు మరణించిన గర్భవతి శవాన్ని పెబ్బేరు కు తరలించి ఆందోళన చేస్తున్న నేపథ్యంలో స్థానిక పోలీసులు రంగ ప్రవేశం చేసి మరణించిన గర్భవతి శవాన్ని పెబ్బేరు మండల కేంద్రంలోని రాకుండా ఆసుపత్రి ముందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మృతురాలి బంధువులతో రాజీ పడే విధంగా పోలీసులు ఉపయోగిస్తున్నారని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు, ఆసుపత్రి ముందుకు శవాన్ని తీసుకు వెళ్లిన బంధువులను కుటుంబ సభ్యులను పోలీసులు అడ్డుకున్నారు, ఈ సంఘటన పట్ల మహిళా సంఘాలు ప్రజాసంఘాల నాయకులు రాజకీయ పార్టీల నాయకులు ఎంత ప్రయత్నం చేసిన పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి చనిపోయిన గర్భవతి శవానికి వేలం కట్టించే ప్రయత్నం చేస్తున్నట్టు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ మధ్యకాలంలో విచ్చలవిడిగా ప్రైవేట్ ఆస్పత్రులు ఏర్పాటు చేసుకొని వైద్యం పట్ల అవగాహన లేని డాక్టర్లు సిబ్బంది ప్రజల ప్రాణాలను తీస్తున్నారని ఇన్ని సంఘటనలు జరిగిన కూడా వనపర్తి జిల్లాలో సంబంధిత జిల్లా కలెక్టర్ కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు ప్రైవేట్ హాస్పిటల్ డాక్టర్లతో కుమ్మక్కై చూసి చూడనట్లు వదిలిపెడుతున్నారని విమర్శలు కూడా వస్తున్నాయి, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి మరణించిన నిండు గర్భవతిని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకునే విధంగా ఆమె మరణానికి కారకులైన ప్రైవేట్ ఆస్పత్రి సిబ్బందిపై వైద్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలు శిక్ష విధించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు ఆమె కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆరోపిస్తున్నారు,

## నేటి తో ముగియనున్న రైతు భీమా సవరణల గడువు

క్రొత్తగా పట్టదారు పాస్బుక్ కలిగిన రైతులు భీమా నమోదు కోసం గడువు ఆగస్టు5.....వ్యవసాయ అధికారి రాంజీ



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో కొత్తగా పాస్ బుక్ లు వచ్చిన రైతులు, రైతు భీమా కోసం ధరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ ఓ రాంజీ,ఎఈవో లు సురేష్ ,పూజిత, తేజశ్విని,అఖిల్,శిరీష ...లు ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుండి 59 సంవత్సరాల లోపు గల రైతులు అర్హులని,మండలంలో నేటి వరకు 154 మంది రైతులు క్రొత్తగా రైతు భీమా చేసుకున్నారని, నూతనంగా రైతుభీమా కోసం ధరఖాస్తు చేసుకునే వారు రైతు భీమా ఎన్రోల్మెంట్ ఫారం, భూమి పట్టదారు పాస్ పుస్తకం, బ్యాంక్ ఖాతా పుస్తకం, పట్టదారు యొక్క ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు వివిధ జిరాక్స్ ప్రతులను ఆగస్టు 5వ తేది లోపు మీ మీ క్లస్టర్లలోని వ్యవసాయ విస్తరణ ఎఅధికారులకు అందజేయాలని కోరారు. అలాగే గతంలో రైతు భీమా కొరకు ధరఖాస్తు చేసుకున్న రైతులు ఏమైనా ఇతరత్రా కారణాల వల్ల మార్పులు చేర్పుల కోసం ఇంత వరకు రైతు భీమా అప్లై చేసుకొని రైతులు వారందరూ అప్లై చేసుకొనుటకు మార్పులు చేర్పుల కోసం చివరి తేది 30వ తేది వరకు అవకాశం ఉందని 30వ తేది లోపుగా అప్లై చేస

## సాంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుందాం

భిన్నత్వంలో ఏకత్వం చాటేవె పండుగలు.

కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : పూర్వీకులనుంచి వస్తున్న ఆచార వ్యవహారాలు, సాంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని బూడిదగడ్డ ఏరియా మహంకాళి దేవాలయంలో జగురుతున్న ఆషాఢమాసం బోనాలజాతర సందర్భంగా ఆలయాన్ని సందర్శించి ఆలయంలో జరిగిన చండీ హెూమం, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయానికి విచ్చేసిన సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు, అర్చకులు కూనంనేనిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ అనాదిగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను ఆచరిస్తూ వాటిని కొనసాగించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇలాంటి ఉత్సవాలకు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని, రాగద్వేశాలు వీడనాడి ప్రతిఒక్కరు భక్తిమార్గంలో నడిస్తే సమాజం ప్రశాతంగా ఉంటుందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు మెండుగా పండి ప్రతి ఒక్కరు సంతోషంగా చేసుకునే పండుగను కసికట్టుగా చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వార్డు కౌన్సిలర్ బోయిన విజయ్ కుమార్, నాయకులు పల్నాటి ప్రశాంత్, గొనె సురేష్, పల్నాటి వాణి,ప్రధాన అర్చకులు నరేంద్ర భవాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్రవంతి మృతి కుటుంబానికి తీరని లోటు..

జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి



మరిపెడ (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి మాచర్ల స్రవంతి అనారోగ్యంతో మృతిచెందగా ఆమె మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. స్రవంతి మృతి ఆ కుటుంబానికి తీరని లోటుగా ఏర్పడిందని యుగంధర్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు కుడితి మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గూగులోత్ సింధూర రవి నాయక్, పలువురు వార్డు సభ్యులు నివాళులర్పించారు. స్రవంతి మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ఆమెకు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## నందిగామ గాంధీ సెంటర్లో ఎస్సై పండు దొర వాహనముల తనిఖీలు



నందిగామ (గౌతమ్ న్యూస్): నందిగామ గాంధీ సెంటర్లో నందిగామ డివిజన్ ఎసిపి. రవి కిరణ్ ఆదేశాల మేరకు సిఐ హనీష్ ఆద్వర్యంలో ఎస్సై పండు దొర వాహనముల తనిఖీలు ముఖ్యంగా ద్వి చక్ర వాహనములను నడుపుతున్న మైనర్లను సెల్ఫోన్ డ్రైవింగ్ చేస్తున్న ద్విచక్ర వాహనదారులను గుర్తించి జరిమానా విధించిన ఎస్సై పండు దొర ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పోపురు పిచ్చయ్య కుటుంబ సభ్యులకు శాసనసభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య పరామర్శ



నందిగామ (గౌతమ్ న్యూస్): చందర్లపాడు మండలం: ముప్పాళ్ళ గ్రామం నందు ఇటీవల మరణించిన పాపురు పిచ్చయ్య కుటుంబ సభ్యులను స్థానిక ఎన్డీఏ నేతలతో కలిసి పరామర్శించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన శాసనసభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్



హనుమకొండ (గౌతమ్ న్యూస్): తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ రెడ్డి మొదటిసారిగా వరంగల్ ప్రెస్ క్లబ్ ను సందర్శించారు. అనంతరం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు పూల మొక్కను అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం అంబారుపేట గ్రామంలో సత్తెమ్మ అమ్మవారికి ఆషాడ మాస సారె సమర్పించిన జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపాటి అరుణ



నందిగామ (గౌతమ్ న్యూస్): అంబారుపేట గ్రామంలో సత్తెమ్మ అమ్మవారికి ఆషాడ మాస సారె సమర్పించిన జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపాటి అరుణ అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళలు జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు





## జగ్గయ్యపేట పట్టణంలోని ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం తాతయ్య





నందిగామ (గౌతమ్ న్యూస్): జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మానవ సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రముఖ వైద్య సిబ్బంది వారితో మరియు స్థానిక తెదేపా నేతలతో కలసి ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ టతాతయ్యఉ ప్రారంభించారు.బి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవ సేవా సంస్థ నిర్వహిస్తున్న ఈ ఉచిత మెగా వైద్య శిబిరంను జగ్గయ్యపేట మరియు,పరిసర ప్రజలు అందరు వినియోగించుకోవాలని తెలిపారు

## శివ్వంపేట మండల వ్యాప్తంగా ఘనంగా బోనాల ఊరేగింపు



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆషాడం మాసం నాలుగవ ఆదివారం పురస్కరించుకొని గ్రామంలో గ్రామ దేవతలకు బోనాల ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మట్టికుండలో అమ్మవారికి నైవేద్యం తీసుకొని డప్పు చప్పుళ్ళతో కల్లుగటం, పోతరాజుల విన్యాసాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పేద ఎత్తున పాల్గొన్నారు

## భారీ బడ్జెట్ తో రైతు ప్రభుత్వం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కకు రైతాంగం రుణపడి ఉంటుంది

### గతంలో ఎప్పుడు రైతుల కోసం బడ్జెట్ 25% కేటాయించలేదు

### రైతు ప్రభుత్వం గా చెప్పడానికి బడ్జెట్, రుణమాఫీ నే నిదర్శనం

### కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దగాని రమేష్ గౌడ్



నెల్లికుదురు (గౌతమ్ న్యూస్): భారీ బడ్జెట్ తో రైతు కు అండగా ధైర్యంగా వ్యవసాయాన్ని చేసుకునే విధంగా రైతులకు బడ్జెట్ను ప్రవేశపెట్టినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బట్టి విక్రమార్కకు రైతులంతా రుణపడి ఉంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దగాని రమేష్ తెలిపారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో ఎన్నడు లేని విధంగారైతుల పక్షపాతిగా 25% బడ్జెట్ను రైతులకు కేటాయించడం పట్ల నేడు రైతాంగం వర్షం వ్యక్తం చేస్తుందని పలికారు, రైతుల కు ఆగస్టు లోపే రుణమాఫీ జరుగుతుందని తెలిపిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటల్లోనే కాకుండా చేతల్లో కూడా రుణమాఫీ జరిపి రైతు కుటుంబాలకు వ్యవసాయం దండగ కాకుండా పండగల చేసుకోమన్న ప్రభుత్వం పై పూర్తి విశ్వాసాన్ని ఉంచారు రైతులు అని తెలిపారు. రైతు బీమా, రైతు సబ్సిడీలు, రైతుబంధు వంటి ఎన్నో కార్యక్రమాలకు ముందుకు తీసుకువెళ్లి మరెన్నో పథకాలను చేపట్టాలని కోరారు

## తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడిగా భరత్ భూషణ్




హైదరాబాద్(గౌతమ్ న్యూస్): తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడిగా భరత్ భూషణ్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డిస్ట్రిబ్యూ టర్ సెక్టార్ నుంచి ఎన్నిక య్యారు. ఇప్పటి వరకూ ఛాంబర్ అధ్యక్షుడిగా పని చేసిన దిల్‌రాజు పదవీ కాలం ముగియడంతో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష పదవికి ఠాగూర్ మధు, భరత్ భూషణ్ పోటీ పడ్డారు. ఉపాధ్యక్ష పదవికి అశోక్ కుమార్, వైవీఎస్ చౌదరి మధ్య పోటీ జరిగింది. దాదాపు 46 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. అధ్యక్షుడిగా భరత్ భూషణ్, ఉపాధ్యక్షుడిగా అశోక్ కుమార్ గెలు పొందారు.

## పుస్తకావిష్కరణ చేసిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



హనుమకొండ (గౌతమ్ న్యూస్): అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ అధికారి డాక్టర్ కాయిత వెంకటి రచించిన 'నేను - నా జీవన ప్రస్తానం' పుస్తకాన్ని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. హనుమకొండ వడ్డేపల్లి రోడ్డులోని పీఆర్ రెడ్డి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి కె. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాయిత వెంకటి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని స్వయం కృషితో ఉన్నత స్థానానికి ఎదిగారని అన్నారు. ఒక పట్టుదలతో ఏదైనా సాధించ వచ్చునని కాయిత వెంకటి నిరూపించారని, ఆయన రచనలు ప్రజలను చైతన్య పరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా డాక్టర్ గిరిజా మనోహర్ బాబు, నెల్లుట్ల రమాదేవి, డాక్టర్ వల్లంపట్ల నాగేశ్వరరావు, అరసం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నిధి, డాక్టర్ పల్లేరు వీరస్వామి, కార్యదర్శి డాక్టర్ మార్క శంకర్ నారాయణ, డి.నర్సయ్య, డాక్టర్ యస్. హరినాధ రావు , రచయిత కాయిత వెంకటి దంపతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత ను అరుణ కీర్తి పతాక పరిచయం చేశారు.

## "చలో హైదరాబాద్" ను విజయవంతం చేయాలి




నర్సంపేట (గౌతమ్ న్యూస్): నర్సంపేట పట్టణంలో ఆదివారం ఉదయం సివిల్ సప్లై హమాలీ యూనియన్ నర్సంపేట గోదాము యందు హమాలి యూనియన్ అధ్యక్షులు కొత్తగట్టు నర్సింగం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసందర్భంగా సివిల్ సప్లై యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 31 జులై 2024 బుధవారం రోజున సివిల్ సప్లై భవనం సోమాజిగూడ యందు జరుగుతున్న ధర్నాలో జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు మరియు అధికారులు కూర్చొని హమాలీ రేట్ల ఒప్పందం రెండు సంవత్సరాలకు ఒకసారి ఒప్పందం ప్రకారం అగ్రిమెంటు 31 డిసెంబర్ 2023 లో ముగియడంతో రాష్ట్ర కమిటీ ద్వారా కమిషనర్ కు కలిసి కొత్త రేట్లు పెంచాలని జనవరిలో నోటీసు ఇవ్వడం జరిగింది.కాని ఇప్పటివరకు అట్టి నాలుగు సార్లు రాష్ట్ర కమిటీ ద్వారా కలిసినా గానీ ఎటువంటి స్పందన లేకపోవడం వలన జూన్ 10 2024 రోజున కమిషనర్ ఆఫీస్ యందు ధర్నా చేసి నోటీసు ఇవ్వడం జరిగింది.రెండు రోజులలో మీకు తెలియపరుస్తామని చెప్పగా ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదన్నారు. అగ్రిమెంటు అయిపోయి ఏడు నెలలు కావస్తున్నా ఎటువంటి జీవోలు రాకపోవడంతో సివిల్ సప్లై భవనం ముందు ధర్నా చేయాలని నిర్ణయించడం జరిగింది. హమాలీ కార్మికులు ఒక క్వింటానికి 40 రూపాయలు ఇవ్వాలని ఈఎస్ఐ వైద్య సౌకర్యం కల్పించాలని నూతన గోదాములు నిర్మించి హమాలీ కార్మికులను ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్ అయిన ప్రతి కార్మికుడికి పింఛన్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి. కుమార్ ,ఎం. మహేందర్ ,రాజు, రవి, మహేందర్ , కిషోర్ ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

### ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తాం

### ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి



జనగామ(గౌతమ్ న్యూస్): జర్నలిస్టులు నిత్య విద్యార్థుల్లా ఉంటూ కొత్త విషయాలను తెలుసుకోవాలని జనగామ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు త్వరలోనే శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుంచి వరంగల్ వెళుతున్న ఆయనకు జనగామలో టీయుడబ్ల్యూజే - ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఇర్రి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సురిగెల బిక్షపతి, కోశాధికారి ఓరుగంటి సంతోష్ ఆధ్వర్యంలో జనగామ జర్నలిస్టులు ఆదివారం ఘన స్వాగతం పలికారు. జనగామ ఆర్టీసీ చౌరస్తాలో పెద్ద సంఖ్యలో చేరుకొని ఆయనకు శాలువాలు కప్పి ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయమై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలో పంపిణీ జరిగేలా చూస్తామన్నారు. జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందించడంతోపాటు పక్కా గృహాల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.

## భావి తరాలకు స్ఫూర్తిని అందించే వారి పేర్లతో ప్రభుత్వ పథకాలు హర్షణీయం



అమరావతి (గౌతమ్ న్యూస్): ప్రభుత్వ పథకాల పేర్ల మార్చడంపై హర్షం వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భావి తరాలకు స్ఫూర్తిని అందించే సమాజ సేవకులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తల పేర్లతో ప్రభుత్వ పథకాలను అమలు చేయడం హర్షణీయమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖలో పథకాలను డా.సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ, అబ్దుల్ కలాం పేర్లతో అమలు చేయాలని నిర్ణయం తీసుకున్న సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్‌కు అభినందనలు తెలుపుతూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. గత ప్రభుత్వ పాలనలో అన్ని పథకాలకు ముఖ్యమంత్రి తన పేరే పెట్టుకొన్నారని అన్నారు. ఆ దుస్సంప్రదాయానికి మంగళంపాడి విద్యార్థులలో స్ఫూర్తిని కలిగించే వారి పేర్లతో పథకాలు అమలు మంచి పరిణామమన్నారు. పాఠశాల విద్యార్థులకు ఇచ్చే విద్యా కానుక ద్వారా యూనిఫాం, పుస్తకాలు, స్కూల్ బ్యాగ్, బూట్లు, సాక్స్ లాంటివి ఇస్తున్నారు. ఈ పథకాన్ని డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో అమలు చేయడం సముచితమన్నారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి, ఆంధ్రా విశ్వవిద్యాలయానికి ఉప కులపతిగా, భారత తొలి ఉపరాష్ట్రపతిగా, 2వ రాష్ట్రపతిగా సమర్థంగా బాధ్యతలు నిర్వర్తించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం రేపటి పౌరులకు మార్గ నిర్దేశనం చేస్తుందన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సైతం గత ముఖ్యమంత్రి తన పేరే పెట్టుకున్నారని.. ఇందుకు భిన్నంగా- 'అపర అన్నపూర్ణ' డొక్కా సీతమ్మ పేరును ఈ పథకానికి పెట్టడాన్ని ప్రతి ఒక్కరం స్వాగతించాలని ఆయన అన్నారు. ఏ వేళలో అయినా కడుపు నిండా అన్నంపెట్టి ఆకలి తీర్చిన దానశీలి డొక్కా సీతమ్మ అంటూ గుర్తు చేసుకున్నారు. వారి దయాగుణం, సేవాభావం విద్యార్థులకు తెలియచేయడం ద్వారా ఆ సద్గుణాలు అలవడుతాయన్నారు. మన దేశపు మిస్సైల్ మ్యాన్ డా.అబ్దుల్ కలాం పేరుతో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించడం ద్వారా యువతలో నూతనోత్తేజాన్ని కలిగిస్తుందన్నారు. పేద కుటుంబంలో పుట్టిన కలాం గారు ఎన్నో ఆటుపోట్ల నడుమ విద్యాభ్యాసం సాగించి శాస్త్రవేత్తగా ఎన్నో విజయాలు అందుకొన్నారు. తదనంతరం రాష్ట్రపతిగా ఆదర్శవంతంగా బాధ్యతలు నిర్వర్తించారు. కలాం గారి జీవన ప్రస్థానం నవతరంలో స్ఫూర్తిని కలిగిస్తుందని పవన్ స్పష్టం చేశారు. మహనీయుల పేర్లతో పథకాలు అమలు చేయడం ద్వారా వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకొంటారని.. ఆ మహనీయుల దివ్యాశీస్సులు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఏపీ ప్రభుత్వం పలు పథకాల పేర్లను మార్చిన సంగతి తెలిసిందే. విద్యా వ్యవస్థలోని పలు పథకాలకు గత ప్రభుత్వం పెట్టిన పేర్లను తొలగించింది. ఇందుకు సంబంధించిన ప్రకటనను ఏపీ మంత్రి నారా లోకేష్ తన ట్విట్టర్ ద్వారా తెలిపారు. రాష్ట్రంలో విద్యాలయాలను రాజకీయాలకు అతీతంగా తీర్చిదిద్దాలని పలు పథకాలకు కొత్త పేర్లు పెడుతున్నట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. జగనన్న అమ్మఒడి స్థానంలో తల్లికి వందనం.. జగనన్న విద్యా కానుక స్థానంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర.. జగనన్న గోరుముద్ద స్థానంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం.. 'మన బడి నాడు-నేడు' స్థానంలో 'మన బడి-మన భవిష్యత్తు' పేర్లను ఖరారు చేశారు. స్వేచ్ఛ పథకం స్థానంలో 'బాలికా రక్ష'.. జగనన్న ఆణిముత్యాలు స్థానంలో అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం పేర్లను ఖరారు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

## కమ్యూనిస్టు విప్లవ పోరుకెరటం కామ్రేడ్ రాయల చంద్రశేఖర్

### ఖమ్మంలో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభ

### హాజరై నివాళులర్పించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కమ్యూనిస్టు విప్లవ పార్టీలు, పౌర హక్కుల నాయకులు.




ఖమ్మం (గౌతమ్ న్యూస్): కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఐదు దశాబ్దాల విప్లవోద్యమ చరిత్రలో ఎన్నో తుపాకీ తూటాలను ధిక్కరించి, పోలీసుల చిత్రహింసలు, జైలు నిర్బంధాలను ఎదుర్కొని, ప్రజా పంథా మార్గంలో ప్రజలను నడిపించి విప్లవోద్యమానికే వన్నె తెచ్చాడని, నేటి భూస్వామ్య లక్షణాలు కలిగిన పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చి ,దోపిడి, పీడన, అసమానతలు లేని సమ సమాజ స్థాపన కోసం జరిగే ప్రజా ,విప్లవ పోరాటంలో నిత్యం చిరస్మరణీయుడని, అరుణ పతాక రెపరెపల్లో చంద్రశేఖర్ కృషి వర్ధిల్లుతుందనీ సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావు అన్నారు.

ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్సార్ గార్డెన్ లో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు కె.రమ అధ్యక్షతన అమరుడు కామ్రేడ్ రాయలచంద్రశేఖర్ సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా పోటు రంగరావు మాట్లాడుతూ కామ్రేడ్ రాయల చంద్ర శేఖర్ 17, 18 సం౹౹ల లేత యవ్వన కాలం నుంచి మరణించే 68 ఏండ్ల దాకా విప్లవోద్యమంలో నీతి, నిజాయితీ, నిబద్ధతతో ఉన్నాడని గుర్తు చేశారు. పార్టీలో ఉన్నత స్థాయి కమిటీలకు ఎదిగాడని, మరణించే నాటికి సి.పి.ఐ. (యం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) కేంద్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ గా కొనసాగుతున్నాడని తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలం నుండి నేటి విప్లవోద్యమం వరకు కుటుంబం అంతా ప్రజల కోసం అంకితమై పనిచేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. విప్లవోద్యమ అగ్రమనేత, 5 దశాబ్దాలు అజ్ఞాత జీవితం గడిపి అమరుడైన రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న ) అడుగుజాడల్లో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ నడిచాడని గుర్తు చేశారు. కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఉద్యమచరిత్ర, కుటుంబ చరిత్ర ఘనమైనది, 5 దశాబ్దాల ఆయన పోరాటదారి గొప్పది. ప్రజాపంథా మార్గం కోసం ఆయన తపన ఉన్నతమైనది. మొక్కవోని దీక్షతో ప్రజల వెంట నడిచిన తీరు ఆదర్శనీయమైనది. ఎర్ర జెండాకు ఔన్నత్యాన్ని తెచ్చిన ఆయన పోరాట స్మృతులు సదా స్మరించదగినవి. అవే మనకు మార్గదర్శకాలు కావాలి. కా౹౹ రాయల చంద్రశేఖర్ ఆయన జీవితకాలంలో విప్లవోద్యమ అరుణ పతాక కింద చేసిన కృషిని ప్రజలంతా ముందుకు తీసుకుపోవాలని కోరారు. ఈ సంస్మరణ సభకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, అరుణోదయ సాంస్కృతిక సామాఖ్య తెలుగు రాష్ట్రాల కన్వీనర్ విమలక్క, నాయకురాలు నిర్మల, ఓపిడిఆర్ జాతీయ కార్యదర్శి భాస్కర్ రావు, రైల్వే యూనియన్ రాష్ట్ర నాయకులు మర్రి యాదవ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీమన్నారాయణ, సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచందర్ , చిన్న చంద్రన్న, కెచ్చల రంగన్న వి. ప్రభాకర్ , ఎం .కృష్ణారెడ్డి,గోకినపల్లి వెంకటేశ్వర్లు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ,సంతాప సందేశాన్ని ఇవ్వడం జరిగింది. కామ్రేడ్ వై.కే, కామ్రేడ్ ఎస్.వి. నాయకత్వంలో గల సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ పార్టీలు సంతాప సందేశాన్ని పంపించి, జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సామాఖ్య కళాకారులు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ను స్మరిస్తూ రాసి, పాడిన విప్లవ గేయాలు పార్టీ కార్యకర్తలను కంటతడి పెట్టించి కర్తవ్యాన్ని గుర్తుచేశాయి. దీంతో ఒక్కసారిగా హాలంతా "ఒత్తుకుంటాం కంటతడిని- ఎత్తుకుంటాం ఎర్రజెండా ను" అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేస్తూ రాయల చంద్రశేఖర్ కు విప్లవ జోహార్లు అర్పించారు.

## ఒలింపిక్స్‌లో భారత్ బోణీ

### షూటింగ్‌లో కాంస్యం సాధించిన మను బాకర్



హైదరాబాద్(గౌతమ్ న్యూస్): పారిస్ ఒలింపిక్స్ లో భారత్ బోణీ కొట్టింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మహిళల సింగిల్స్ విభాగంలో మను భాకర్ కాంస్య పతకం సాధించింది. 221.7 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచిన మను భాకర్. తొలి రెండు స్థానాల్లో సౌత్ కొరియా అథ్లెట్లు నిలిచారు. హరియాణాకు చెందిన మను భాకర్ 2002లో జన్మించారు. ఆమె 2018 ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ వరల్డ్ కప్‌లో భారతదేశం తరఫున ఆడి రెండు బంగారు పతకాలు సాధించారు. 2018 కామన్వెల్త్ గేమ్స్‌లో మహిళల 10 మీటర్ ఎయిర్ పిస్టల్ షూటింగ్ విభాగంలో స్వర్ణం సాధించారు. అప్పటికి ఆమె వయసు కేవలం 16 ఏళు మాత్రమే. 2020లో భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన అర్జున అవార్డుతో మను బాకర్‌ను సత్కరించింది.

## కేంద్రమంత్రి జైపాల్‌రెడ్డికి నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): దివంగత కేంద్ర మాజీ మంత్రి ఎస్. జైపాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సీఎం రేవంత్ ఆయనకు ఆదివారం నివాళు లర్పించారు. హైదరాబాద్ నెక్లెస్‌రోడ్డులోని స్ఫూర్తి స్థల్‌లో రేవంత్ తన కుటుంబ సభ్యులతో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## స్మార్ట్ గా2 లక్షల 30000 స్వాహా

### ఇండియన్ బ్యాంక్ అప్ స్మార్ట్ యాప్ ద్వారా మోసపోయిన గుండ గాని శ్రీధర్

మహబూబాబాద్ (గౌతమ్ న్యూస్ ) : మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పెద్ద ఎల్లాపురం గ్రామానికి చెందిన గుండగాని శ్రీధర్ ఎకౌంట్లో రెండు లక్షల 30వేలు కాజేసిన చేసిన సైబర్ నేరగాళ్లు ఇండియన్ బ్యాంక్ ఆఫ్ పేరుతోఅప్ స్మార్ట్ యాప్ అప్డేట్ చేసుకోవాలని మెసేజ్ రావడంతో సెల్లో డౌన్లోడ్ చేసుకున్నాడు గుర్తుతెలియని వ్యక్తి నుండి కాల్ వచ్చి మీకు లోన్ ఇస్తామని మీ ఒక్క ఓటిపి వస్తుందని చెప్పగా ఆయన దాన్ని తిరస్కరించాడు నాలుగు గంటల తర్వాత 2,30,000 కట్ అయినట్టు నుండి మెసేజ్ వచ్చింది నాకు తెలియకుండా నా అకౌంట్ లో డబ్బులు కాజేసారని సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేశారు గంగారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది 26వ తారీకు నుండి తన సెల్లు ను ఎవరో ఐజాక్ చేశారని ప్రతి మెసేజ్లు సైబర్ నేరగాళ్లకు వెళుతున్నాయి నా సెల్ లో ఉండే ఆధార్ తో ఇండియన్ స్మార్ట్ యాప్ డౌన్లోడ్ చేసి ఆధార్ తో లింక్ అయి డబ్బులను కాజెశారు బాధితుడు తెలిపారు ఆండ్రాయిడ్ ఫోన్ వాడే వాళ్ళు ప్రతి ఒక్కరు మన సెల్ ఫోన్ లో మెసేజ్ బాక్స్ లో spam blocked ఉంటుంది సైబర్ నేరగాలని ఫోన్ చేసి మనకు ఓటీపీ spam అడిగినప్పుడు మనకు తెలియకుండానే spam blocked లో వారి నెంబర్ ఫీడ్ అవుతుంది చేసే మెసేజ్ కానీ ట్రాన్సాక్షన్స్ కానీ నేరగాళ్లకు తెలిసిపోతాయి ఈ విధంగా ఫోన్ పే. గూగుల్ పే. బ్యాంకఅప్ ల నుండి కానీ డబ్బులు సైబర్ నేరగాళ్లకు సులువు మారింది

## లాల్ దర్వాజా బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్ ) : హైదరాబాదులో బోనాల పండుగ సందర్భంగా లాల్ దర్వాజా సింహవాహిని శ్రీ మహంకాళి దేవాలయాన్ని ఆదివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజ లు చేశారు. అనంతరం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ లాల్ దర్వాజ అమ్మవారి బోనాలకు హైదరాబాద్ లో ప్రత్యేక స్థానముందన్నారు. అమ్మవారిని దర్శించుకుంటే సకల బాగ్యాలు కలుగుతా యని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండుతాయాని, ప్రజలు ప్రగాఢ విశ్వాసంతో ఆరాధిస్తారన్నారు. తెలంగాణ ప్రజలు సుభిక్షం గా ఉండాలని అందరి పై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.

## అమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన డిప్యూటీ సీఎం భట్టి




హైదరాబాద్ (గౌతమ్ న్యూస్ ) : హైదరాబాద్ పాతబస్తీలో లాల్ దర్వాజ బోనాల పండుగ ఘనంగా జరుగుతోంది. అదివారం ఉదయం నుంచి అమ్మవారిని దర్శించుకుంటున్నారు భక్తులు. అమ్మవారికి ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో మొదటి బోనాల పండుగ అని అన్నారు. అమ్మ వారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం సంతోషంగా ఉందన్నారు. పాత బస్తీ ప్రజలను మహంకాళి అమ్మవారు నిరంతరం కాపాడుతోందన్నారు. బోనాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సీఎం ఆదేశాలతో అన్ని దేవాలయాలలో పూర్తి ఏర్పాట్లు చేశామని చెప్పారు. బడ్జెట్ లో హైదరాబాద్ అభివృద్ధికి 10 వేల కోట్లు కేటాయించామని చెప్పారు భట్టి. సకల సౌకర్యాలకు హైదరాబాద్ కేంద్ర కావడంతో ఇతర ప్రాంతాల వాళ్లు నివాసం ఉంటున్నారని తెలిపారు. శాంతి భద్రతల పరంగా ఏ మాత్రం వెనకడుగు వేయకుండా ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఆలయ కమిటీ.. ఇతర ప్రభుత్వ శాఖల కృషితో లాల్ ధర్వాజ బోనాల పండుగ ఘనంగా జరుగుతోందన్నారు.

## సఖీ జాతీయ మహిళా మండలి నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గా నన్నక సీత



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్ ) : సఖీ జాతీయ మహిళా మండలి నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గా హైదరాబాద్ కు చెందిన యోగ టీచర్ నన్నక సీత నియమకమయ్యారు. ఈమేరకు సఖి ఫౌండేషన్ చైర్మన్ ఫౌండర్ నరాల సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ నన్నక సీత యోగ టీచర్ గా , వారు వివిధ సామాజీక సేవ కార్యక్రమాలు చేపట్టి ఎన్నో రకాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ ప్రముఖుల మన్ననలతో ఓ మహిళగా ఉన్నత పదవులు అలంకరిస్తూ అగ్రస్థానంలో ఉన్నారు. వారిని నేషనల్ రిజిస్టర్ బాడీలోకి తీసుకుంటూ వారి సేవలు హైదరాబాదు తో పాటు దేశ మొత్తం ఉపయోగించుకోవాలని సఖి భావిస్తున్నదన్నారు. సఖీ జాతీయ మహిళా మండలిలో చేరినందుకు వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ఈసందర్భంగా నన్నక సీత మాట్లాడుతూ సఖీ జాతీయ మహిళా మండలి నేషనల్ వైస్ ప్రెసిడెంట్ గా ఎంపిక చేసిన చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. మహిళలోకానికి తనవంతు సేవలు అందిస్తానన్నారు.

## ట్రైబల్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ కు ఘనంగా సన్మానం



మహబూబాబాద్ (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్ చంద్రారెడ్డి,మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ ఆదేశాల మేరకు అదివారం ట్రైబల్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ను మహబూబాబాద్ లో ఘనంగా సన్మానం చేశారు.



ఈసందర్భంగా మహబూబాబాద్ మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ బహుజన మార్గదర్శకుడు మలి దశ తెలంగాణ ఉద్యమ కారుడు ఎల్ హెచ్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మా తండా లో మా రాజ్యం అనే నినాదం తో తండల గ్రామ పంచాయతీ ల పితమహుడు డాక్టర్ బెల్లయ్య నాయక్ అని కొనియాడారు ఈ కార్యక్రమం లో ఎస్ టీసెల్ రాష్ట్ర కో అడినేటర్ గుగులోత్ వెంకట్ నాయక్ మహబూబాబాద్ అర్బన్ అధ్యక్షులు ఘనపూరపు అంజయ్య, ఎస్ టీ సెల్ జిల్లా అధ్యక్షులు బోడ రవికుమార్ , ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు లింగాల వీరభద్రం గౌడ్, ఎస్ టీసెల్ పట్టణ అధ్యక్షులు శేఖర్ నాయక్ రైతు సంఘం నాయకుడు కొత్త యుగేందర్ రెడ్డి మోకు దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిగే భద్ర సేన గౌడ్ గౌరవ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ గౌడ్ కార్యదర్శి గడ్డం సమ్మయ్య గౌడ్ జిల్లా ఉప అధ్యక్షులు ముంజాల సంజీవ గౌడ్, బొమ్మగాని మహేష్ గౌడ్ కురవి మండల అధ్యక్షులు గిరగని రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ధర్నాపై చింతా మోహన్ కీలక వ్యాఖ్యలు అప్పులపై ఎవర్ని నమ్మాలని ప్రశ్న..!




ఏపీలో వైసీపీ నేతల్ని టార్గెట్ చేస్తున్నారంటూ ఢిల్లీలో జగన్ చేసిన ధర్నా విఫలమైందని కాంగ్రెస్ మాజీ ఎంపీ చింతా మోహన్ విమర్శించారు. జగన్ మోడీకి బిడ్డలాంటోడని, మోడీ పర్మిషన్ ఇచ్చి, ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జగన్ చేత ధర్నా చేయించారని ఆయన ఆరోపించారు. జగన్ ఎందుకు ధర్నా చేశారు? ఓడిపోయినందుకు ధర్నా చేశారా? సానుభూతి కొరకు ధర్నా చేస్తారా అని ప్రశ్నించారు. ఢిల్లీ ధర్నా వల్ల జగన్ అబాసు పాలయ్యారన్నారు. జగన్ వైఖరిని తీవ్రంగా ఖండించారు. అలాగే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చంద్రబాబును కొట్టాడని నిన్న జరిగిన ప్రెస్ మీట్ లో జగన్ వ్యాఖ్యానించడం అబద్ధమని చింతా మోహన్ తెలిపారు. పెద్దిరెడ్డి, చంద్రబాబు ఇరువురూ చదువుకునే రోజుల్లో చెరొక గ్రూపుకు నాయకత్వం వహించేవారన్నారు.ఒక్క ఛాన్స్ ఇవ్వమని జగన్ అడిగారని, ప్రజలు ఇచ్చారు అంతే అన్నారు. జగన్ పాలనలో ఎస్సీ కార్పొరేషన్, ఎస్టీ కార్పొరేషన్ మైనారిటీ, కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్ నిర్వీర్యం అయిపోయాయని ఆరోపించారు. వైసీపీ పాలనలో నిర్వీర్యం అయిపోయిన కార్పొరేషన్లను టీడీపీ ప్రభుత్వం ఏం చేయబోతోందని చింతా మోహన్ ప్రశ్నించారు.నిధులు ఇస్తారా? ఇవ్వరా టిడిపి ప్రభుత్వ వైఖరి ఏమిటని నిలదీశారు. నిన్న తాను సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిని కలిశానని, ఎస్సీ కార్పొరేషన్ పరిస్థితి ఏమిటని అడిగితే ఆ అధికారి నోరే కదపలేదన్నారు. కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల్లో ఎస్సీ ఎస్టీ ఓబీసీ మైనారిటీ కార్పొరేషన్లకు దండిగా నిధులు ఇచ్చి, యువతను ఆదుకుంటున్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలో రైతులు, రైతు కూలీల పరిస్థితి అధ్వానంగా ఉందని, ఇందుకు కారకులెవరో జగన్, చంద్రబాబు సమాధానం చెప్పాలన్నారు. మోడీ, చంద్రబాబు చెవిలో పువ్వులు పెట్టారని, అమరావతి, పోలవరం నిర్మాణం కు కేంద్ర బడ్జెట్లో ఒక్క పైసా గ్రాంట్ గా నిధులు ఇవ్వలేదన్నారు. అమరావతి కి 15 వేల కోట్లు అప్పు ఇప్పిస్తామని చెప్పడం బిజెపి ప్రభుత్వ ద్వంద నీతికి నిదర్శనమన్నారు. కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు జరిగిన అన్యాయం గురించి పక్క రాష్ట్రాల్లో నవ్వుకుంటున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ అప్పుల గురించి 7 లక్షల కోట్లు అని ఒకరు, కాదు 13 లక్ష కోట్లు అని మరొకరు చెబుతున్నారని, ఎవరి మాటలు నమ్మాలో జనానికి అర్థం కావడం లేదన్నారు. రాష్ట్ర అప్పులుపై వాస్తవాలు ప్రజలకు తెలియాలంటే నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు.

# సీపీఆర్ శిక్షణను ప్రతి ఒక్కరు నేర్చుకోవాలి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ




ఖానాపురం( గౌతమ్ న్యూస్ ) : హృదయ శ్వాస కోశ పునర్జీవన చర్య ద్వారా ప్రాణాలను రక్షించే సీపీఆర్ శిక్షణను ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. ఖానాపురం మండలం అశోక్ నగర్ లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సైనిక్ స్కూల్ లో సిపిఆర్ ట్రైనింగ్ , వైద్య శిభిరం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ సీపీఆర్ శిక్షణ అనేది ప్రతి ఒక్కరు నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరైనా ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నప్పుడు వారిని కాపాడే అవకాశం ఉంటుందని వైద్య సిబ్బందే కాదు అందరూ నేర్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. సిపిఆర్ అంటే కార్డియో పల్మోనరి రిసీక్షన్ అంటారు. అనగా హృదయ శ్వాస కోశ పునర్జీవన చర్య అంటాము.ఇది ఒక వ్యక్తి యొక్క శ్వాస లేదా హృదయ స్పందన ఆగిపోయినప్పుడు అత్యవసరంగా ప్రాణాల్ని కాపాడే ఒక ప్రక్రియ ఇది విద్యుత్ షాక్ మరియు నీటిలో



మునిగిపోవడం ఏదైనా మెడికల్ ఎమర్జెన్సీలో శ్వాస గుండె ఆగినప్పుడు చాతిని ప్రెస్ చేయడం శ్వాస నోటి ద్వారా ఇవ్వడం జరుగుతుంది . ప్రాణాన్నికాపాడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు నేర్చుకోవాల్సిన అవసరం ఉందని కోరారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ ఒక వ్యక్తి గుండె కొట్టుకోవడం స్థంభించినప్పుడు లేదా ఊపిరితిత్తులు శ్వాస తీసుకొని స్థితిలో ఉన్నప్పుడు వెంటనే ఆ చర్యల పునర్జీవన చర్యల ద్వారా అత్యవసర స్థితిలో ప్రాణాలు రక్షించే విధానమే సిపిఆర్ అన్నారు. పిల్లలకు సీపీఆర్ శిక్షణ ఇవ్వడం జరిగింది. డిప్యూటీ



డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా నుండి సిపిఆర్ ప్రోగ్రాం రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా అయ్యిందన్నారు. వైద్యశిభిరంలో విద్యార్థులకు పరీక్షలు చేసి అవసరమైన మందులు అందించారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్ , సిపిఆర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ రావు, ఖానాపురం మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మల్యాల అరుణ్ కుమార్ , డాక్టర్ జ్యోతి , పల్లె డాక్టర్లు డాక్టర్ రాకేష్ ,డాక్టర్ సతీష్ ,డాక్టర్ రుచిత డాక్టర్ సునీత ,సీహెచ్ ఓ శ్యామ్ వైద్య సిబ్బంది ,హెల్త్ సూపర్ వైజర్స్ రామలింగయ్య, దేవిక ,కనుకలక్ష్మి , రాంప్రసాద్ రెడ్డి, భాస్కర్, బద్రు ,రమాదేవి ,రమ్య, విజయ విజయ రాణి ఆశాలు కౌసల్య, పార్వతి, కవిత,ర శ్రీలత,కావేరి,భారతి ,కళాశాల డైరెక్టర్ ,వైస్ ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# క్రీడా కురుక్షేత్రమే ఒలింపిక్స్



జీవితంలో ముఖ్యమైన విషయం జయించడమే కాదు, బాగా పోరాడడం కూడా. ఇదే క్రీడలకు కూడా వర్తిస్తుంది. ఏ క్రీడ అయినా గెలుపొందడం కంటే పాల్గొనడం చాలా ముఖ్యమని ఆయన ప్రధాన సందేశం. ఒకవేళ ఓటమి చవి చూసినా క్రీడా స్ఫూర్తితో ఆ క్రీడను ఆస్వాదిస్తారు. ఆధునిక ఒలింపిక్స్ పితామహుడు పియరీ డి కూబెర్టిన్ ప్రధాన ఆశయం కూడా ఇదే. మొదటి స్థానంలో నిలబడటం అనే ఆత్రుత పక్కన పెట్టి పాల్గొనడం, బాగా ఆడటం క్రీడల ఆశావాద దక్కోణంగా క్రీడాకారులందరూ గుర్తించాలనేది ఒలింపిక్ క్రీడల ప్రధాన సందేశం. ప్రపంచాన్ని మార్చే శక్తి, స్ఫూర్తినిచ్చే శక్తి క్రీడలకు ఉంది. అంతే కాదు మరెవ్వరూ చేయని విధంగా ప్రజలను ఏకం చేసే శక్తి క్రీడలకు ఉంది. దీనిని నిరూపిస్తూ నిర్వహిస్తున్న క్రీడలే ఒలింపిక్ క్రీడలు. ఎన్నో క్రీడలు.. మరెన్నో దేశాలు.. ప్రపంచవ్యాప్తంగా అథ్లెట్లందరూ కలిసి పోటీపడే విశ్వ వేదిక ఒలింపిక్స్. ఆటలాడే ప్రతి దేశానికి ఆశల సౌధం అది! క్రీడాకారుల ప్రతి ఒక్కరి అంతిమ లక్ష్యం అది! పతకం నెగ్గి తమ దేశ జెండా ఎగురుతుంటే పోడియం మీద గర్వంతో రొమ్ము విరుచుకు నిలబడాలని కోరుకునే.. క్రీడా కురుక్షేత్రమే ఒలింపిక్స్ ఐదు ఖండాలను ఒక్కతాటిపైకి తెస్తూ.. నాలుగేళ్లకోసారి జరిగే ఈ ఆటల పండుగది దశాబ్దాల ఘన వారసత్వం.14 దేశాలు, 241 అథ్లెట్లతో మొదలైన ఆధునిక ఒలింపిక్స్ ఇప్పుడు 200 పైచిలుకు దేశాల నుంచి 11 వేల క్రీడాకారులతో ప్రపంచంలోనే అతిపెద్ద క్రీడా వేడుకగా మారింది. అందుకే ఒలింపిక్స్ విశ్వ వ్యాప్తంగా ఆదరణ పొందింది ఈ విశ్వ క్రీడల కోసం క్రీడా ప్రపంచం ఊపిరి బిగబట్టి చూస్తుంది. ఇందులో తమ క్రీడాకారులు ఆడాలని పతకాలు గెలవాలని, వేదికపై తమ దేశ జెండా ఎగరాలని ప్రతి దేశం కోరుకుంటుంది. మరెన్నో దేశాలు ఒట్టి చేతులతోనే తిరిగొస్తున్నాయి. అయినా పోటీ పడడమే గొప్ప అనుకుంటాయి. అంత గొప్పది ఒలింపిక్స్ విశ్వ క్రీడలకు 3000 ఏండ్ల చరిత్ర ఉంది. క్రీస్తుపూర్వం 776 లోనే ఒలింపిక్స్ ప్రారంభమైనాయి . క్రీస్తు శకం 393 తర్వాత ఆగిపోయాయి. వాటిని ప్రాచీన ఒలింపిక్ క్రీడలు గా పిలిచారు. మళ్లీ 1896లో మొదలై, నాలుగేళ్లకోసారి జరుగుతున్నాయి. వీటిని ఆధునిక ఒలింపిక్స్ అంటున్నారు. ఇవి ప్రపంచ యుద్ధాల సమయంలో (1914, 1940, 1944) ఆగిపోగా.. కరోనా కారణంగా ఒక ఏడాది ఆలస్యంగా మొదలయ్యాయి. ఒలింపిక్స్ పుట్టుక వెనుక ఆసక్తికరమైన కథ ఉంది. క్రీస్తు పూర్వం ఎనిమిదో శతాబ్దంలో గ్రీకు సామ్రాజ్యంలోని రాజ్యాల మధ్య తరచూ యుద్ధాలు జరిగేవి. దానివల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడేవాళ్లు. గ్రీకు సామ్రాజ్యంలో ఎప్పుడు అశాంతి ఉండేది. దాంతో, ఈ యుద్ధాలు ఆపి, రాజ్యాల మధ్య శాంతి నెలకొల్పాలని గ్రీకులు అనుకున్నారు. అందుకు రాజ్యాల మధ్య ఆటలు ఆడించడమే మంచిదని నిర్ణయించారు. అలా క్రీస్తు పూర్వం 776లో తొలిసారి దక్షిణ గ్రీసులో ఒలింపియా అనే ప్రాంతంలో ఆటల పోటీలను నిర్వహించారు. క్రమంగా దానికి ఒలింపిక్స్ అనే పేరొచ్చింది.

### యుద్ధాలను ఆపిన ఒలింపిక్స్

ప్రతి నాలుగేండ్లకోసారి నిర్వహించే ఈ ఈ క్రీడా పోటీలు జరిగేటప్పుడు యుద్ధాలు ఆపేవారు. ప్రజలు తమ పనులన్నీ పక్కన పెట్టి మరీ.. క్రీడలు జరిగే పట్టణానికి వచ్చేవాళ్లు. కానీ, రోమ్ చక్రవర్తి థియోడోసియస్ గ్రీస్ సామ్రాజ్యాన్ని జయించాక అన్ని ఉత్సవాలను నిలిపివేశాడు . దాంతో, క్రీస్తు శకం 393 లో ఒలింపిక్స్ కూడా ఆగిపోయినయ్. అయితే, ఫ్రాన్స్కు చెందిన చరిత్రకారుడు చార్లెస్ పియెర్ డి ఫ్రెడీ, బెరోన్ డి కోబర్టిన్ ఒలింపిక్స్ మళ్లీ మొదలు పెట్టేందుకు కృషి చేశారు. ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ)ని 1896లో స్థాపించారు. వీళ్ల కృషి వల్ల., ప్రాచీన క్రీడలు ఆగిన ప్రదేశం ఏథెన్స్ లోనే 1896లో ఆధునిక ఒలింపిక్స్ ప్రారంభమైనాయి ఈ క్రీడోత్సవంలో 14 దేశాలకు చెందిన 241 అథ్లెట్లు పోటీ పడ్డారు. వాళ్లంతా పురుషులే. పురాతన సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఇప్పుడు కూడా నాలుగేళ్లకోసారి గేమ్స్ నిర్వహిస్తున్నారు. ఆధునిక ఒలింపిక్స్ అధికారిక క్రీడలుగా గుర్తించగా... ఇప్పటిదాకా 28 సార్లు జరిగాయి. ప్రపంచ యుద్ధాల కారణంగా మూడు సార్లు రద్దయ్యాయి.

### రెండు కళ్లు చాలవు

పది, పదిహేను దేశాలు పోటీపడే క్రికెట్ వరల్డ్ కప్ టోర్నీనే హంగామాగా ఉంటుంది. అలాంటిది పదుల సంఖ్యలో జరిగే క్రీడలు ఒక్కచోట జరిగితే.. వందల దేశాలు, వేలాది మంది ఆటగాళ్లు ఒకే వేదికపై పోటీపడితే మామూలుగా ఉంటదా! పైగా, ఆ క్రీడోత్సవం నాలుగేళ్లకోసారి జరిగితే.. దానికోసం ఆతిథ్యమిచ్చే దేశం వేలాది కోట్లు ఖర్చు పెడితే.. పోటీల కోసం యావత్ ప్రపంచం ఎదురు చూస్తుంటే చూడ్డానికి రెండు కళ్లు చాలవు! ఒలింపిక్స్ ఉండే ఆదరణ అది. ఎప్పట్లాగే, ఈసారి కూడా పారిస్ ఒలింపిక్స్ కోసం అంత ఆతృత. ఎవరెలా ఆడతారు ఏ దేశం హవా నడుస్తోంది ఎన్ని రికార్డులు బద్దలవుతాయనే లెక్కలేసుకున్నారు.

### ప్రపంచంలో అతిపెద్ద క్రీడా వేడుక

విశ్వ క్రీడా సంబరం ఒలింపిక్స్ ఈ నెల 26 నుంచే. పారిస్ వేదికగా అంగరంగ వైభవంగా క్రీడలను నిర్వహించడానికి సన్నాహాలు పూర్తయ్యాయి. ఎప్పట్లాగే ఎన్నో ఆశలతో భారత బృందం కూడా ఒలింపిక్స్కు సిద్ధమైంది. గత పర్యాయం తో పోలిస్తే ఈసారి ఒలింపిక్స్లో పోటీపడే అథ్లెట్ల సంఖ్య తగ్గింది. సంఖ్య తగ్గినా ఒలింపిక్స్ లో 124 మంది తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు.. కాబట్టి ఈసారి టోక్యోకు దీటుగా పతకాలు సాధించగలమనే ధీమా భారత బృందంలో ఉంది. 2021లో జావెలిన్ త్రో లో స్వర్ణం సాధించి భారత అథ్లెటిక్స్ సువర్ణాధ్యాయాన్ని లిఖించిన నీరజ్ చోప్రా మరోసారి భారీ అంచనాలతో బరిలోకి దిగుతున్నాడు. గత క్రీడల్లో కాంస్యం సాధించిన హాకీ జట్టు ఈసారి పతకం రంగు మార్చాలనే పట్టుదలతో ఉంది. 2016, 2021లో నిరాశపరిచిన షూటర్లు ఈసారి పతకాలు కొల్లగొట్టాలనే కసితో ఉన్నారు. ఇంకా బ్యాడ్మింటన్, బాక్సింగ్, రెజ్లింగ్లోనూ పతకాశలు రేపుతున్న క్రీడాకారులు చాలామందే ఉన్నారు. మరి ఈ బృందం అంచనాలను అందుకుంటుందా పతకాల సంఖ్యను రెండంకెలకు తీసుకెళ్తుందా ‘ఐక్యత మరియు స్థితిస్థాపకత’. అనే నినాదం తో పారిస్ వేదికగా జులై 26 నుండి జరగబోయే ఒలింపిక్స్లో క్రీడాభిమానులు, నిపుణుల అంచనాలకు అనుగుణంగా మన క్రీడాకారులు భారత్ పతాకాన్ని పారిస్ వినువీధుల్లో గర్వంగా ఎగురవేస్తారని, పతకాల పంట పండిస్తారని ఆశిద్దాం.

# రైతు ‘పంట’ పండించిన బడ్జెట్!



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన తొలి బడ్జెట్లో రైతుకు, వ్యవసాయానికి పట్టం కట్టింది. కొత్త సంక్షేమ పథకాలు ఏవీ లేవని బడ్జెట్పై చర్చలో కేసీఆర్ విమర్శలు గుప్పించినప్పటికీ ఇది రైతు పంట పండించనున్న బడ్జెట్గా చెప్పాలి. వ్యవసాయశాఖకు భారీగా రూ.72,659 కోట్లు కేటాయించగా, రూ.2లక్షల రుణమాఫీ కోసం రూ.31వేల కోట్లను అదనంగా కేటాయించారు. తొలిసారిగా రైతు కూలీలకు కూడా పట్టాలతో సంబంధం లేకుండా ఏడాదికి 12 వేల రూపాయలు ఇవ్వనున్నట్లు మంత్రి చెప్పడం ముదావహం. అలాగే రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నగర అభివృద్ధికి రూ.10 వేల కోట్లను కేటాయించి మంత్రి నివ్వెరపరిచారు. సంక్షేమానికి రూ.40 వేల కోట్లు కేటాయించారు. దీంతో అప్పుల చెల్లింపుతో పాటు ప్రజా ప్రయోజనాలకు కూడా భారీగా వ్యయం చేయనున్నట్లు రాష్ట్ర బడ్జెట్ పేర్కొంది.

### ప్రధాన కేటాయింపులు..

2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క గురువారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. మొత్తం బడ్జెట్ వాల్యూ 2,91,159 లక్షల కోట్లు కాగా, అందులో రెవెన్యూ వ్యయం రూ.2,20,945 కోట్లు, మూలధనం వ్యయం రూ.33,487 కోట్లుగా ఉంది. ఈ క్రమంలో వ్యవసాయశాఖకు భారీగా రూ.72,659 కోట్లు, సంక్షేమానికి రూ.40 వేల కోట్లు, సాగునీటి రంగానికి రూ.26 వేల కోట్లు కేటాయించారు. ఇవే కాకుండా పంచాయతీరాజ్ శాఖకు రూ.29, 816 కోట్లు, విద్యాశాఖకు రూ.21,292 కోట్లు, వైద్యారోగ్య శాఖకు రూ.11, 468 కోట్లు. ఎస్టీ సంక్షేమానికి రూ.17,056 కోట్లు. ఎస్సీ సంక్షేమానికి రూ. 33,124 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.9200 కోట్లు, ట్రాన్స్‌కో, డిస్కంలకు రూ.16,410 కోట్లు, మొత్తం హైదరాబాద్ అభివృద్ధికి రూ.10 వేల కోట్లు మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌కు రూ.1500 కోట్లు కేటాయించారు.

### ఫక్తు వ్యవసాయ బడ్జెట్

బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసింది. మొత్తం రూ.72,659 కోట్లను రైతాంగానికి కేటాయించింది. రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలకు ఆ నిధులను వినియోగించనుంది. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యానవన పంటలు, ఆధునిక వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇప్పటికే రుణమాఫీ తొలివిడతలో లక్ష వరకు రుణాలు ఉన్న అన్నదాతల అకౌంట్లలో నగదు జమ చేసిన ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15లోపు 2 లక్షల మేర రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం చేసింది. అలాగే తాము ఇస్తానన్న 15 వేల రైతు భరోసా పథకాన్ని అమలు చేసే విధంగా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించింది. ఈ పథకానికి మార్గదర్శకాలు ఎలా ఉండాలనేది ఈ బడ్జెట్ సమావేశాల్లోనే.. చర్చించి తుది నిర్ణయం తీసుకుని అమలు చేస్తామని ప్రభుత్వం పేర్కొంది.

### భూమి లేని రైతు కూలీలకు నజరానా..

రాష్ట్రంలో చివరి రైతు వరకు సంక్షేమ ఫలాలు అందలనేదే సర్కార్ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఆర్థిక భద్రత కరువై పని దొరకని రోజుల్లో రైతు కూలీలు పస్తులుండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టాలు ఉన్న రైతులకే భరోసా నిచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టాలు లేని పేద రైతులను గాలికొదిలేసింది. వారందరినీ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కొత్త పథకానికి శ్రీకారం చుట్టబోతోంది. రైతు కూలీల ఆర్థిక, జీవన స్థితిగతులు మెరుగుపరిచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు అందిచనున్నట్లు పేర్కొంది. ఈ పథకానికి కూడా ఈ సంవత్సరంలోనే శ్రీకారం చుట్టుబోతున్నట్లుగా మంత్రి ప్రకటించారు. అయితే దేశ చరిత్రలో భూమి లేని పేద రైతులకు నగదు పంపిణీ చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం.

### ఎలా గట్టెక్కిస్తారు

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అప్పులు పది రెట్లు పెరిగాయి తప్ప తెలంగాణ ఆకాంక్షలు తీరలేదని బడ్జెట్ సమర్పణ సందర్భంగా ఆర్థికమంత్రి ప్రకటించారు. బంగారు తెలంగాణ చేస్తామని అప్పుల తెలంగాణను మిగిల్చారని ఆరోపించారు. కోట్లాది ప్రజల ఆశల మేరకు ఉద్యోగాలు, నీళ్లు దక్కకపోగా ఒంటెద్దు పోకడలతో ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేశారని, అప్పుల పెరగడంతో పాటు బిల్లుల బకాయిలు భారీగా పెరిగాయని మంత్రి తెలిపారు. కొత్త ఉద్యోగాలు సృష్టించడానికి బదులు ఉన్న ఉద్యోగాలను కూడా ఇవ్వలేదని, జీతాలు పెన్షన్ చెల్లింపులు సైతం చేయలేని దుస్థితి ఏర్పడిందని ఆర్థిక మంత్రి తెలిపారు. ఈ పరిస్థితుల్లో పదేళ్ల తర్వాత వాస్తవిక బడ్జెట్ ప్రవేశపెట్టామని మంత్రి చెప్పుకొచ్చారు. అయితే ఆరు గ్యారెంటీల అమలు విషయంలోనే మల్లగుల్లాలు పడుతున్న ప్రభుత్వం వాటితోపాటు ప్రకటించిన భారీ స్థాయి నజరాలను ఎలా చెల్లిస్తుందనేదే అసలు సమస్య. కేంద్ర సహాయంపై ఆశలు కూడా ఆవిరవుతున్న వేళ.. కాంగ్రెస్ ప్రభుత్వ తొలి బడ్జెట్ సాహసోపేతమైన ప్రకటన అనే చెప్పాల్సి ఉంటుంది. కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఆసరా పెన్షన్ల పెంపు, విద్యా భరోసా కార్డు, జాబ్ క్యాలెండర్ వంటి గుదిబండలను దాటుకుని రాష్ట్ర ప్రభుత్వం తన హామీలన్నింటినీ క్రమంగా నెరవేరుస్తుందని ఆశిద్దాం.

# ఉచిత బస్సుపై సీఎం సమీక్ష..!



ఏపీఎస్ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సులు, రవాణా శాఖలో పలు అంశాలపై నేడు సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించనున్నారు. మహిళలకు ఫ్రీ బస్సు దిశగా అధికారుల కసరత్తు పూర్తయింది. తెలంగాణ, కర్ణాటక లలో ఫ్రీ బస్సుల అమలును అధ్యయనం చేసి.. అనంతరం ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు విధి విధానాలు నిర్ణయించే అవకాశం ఉంది. ఏపీఎస్ఆర్టీసీ లో నిత్యం ప్రయాణించే ప్రయాణికులలో 15 లక్షల వరకూ మహిళలు ఉన్నారు. దాంతో ఉచిత బస్సు ప్రయణానికి నెలకు 250 కోట్ల ఖర్చు వస్తుంది అని అంచనా వేస్తున్నారు. అయితే మహిళలకు ఉచిత బస్సు అమలుకు ప్రభుత్వం నెలకు 25% వరకూ కార్పొరేషన్ కు వదిలేయాలి. మరో 125 కోట్ల వరకూ నెలకు ఆర్టీసీ కే ప్రభుత్వం రీఇంబర్సుమెంటు ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో మహిళల ఆక్యుపెన్సీ రేషియో పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. సీఎం సమీక్షలో మహిళలకు ఉచిత బస్సుపై అన్ని అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది.

# రైతు భరోసాపై మంత్రి భట్టి విక్రమార్క కీలక ప్రకటన!



రైతు భరోసా పై తెలంగాణ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకోబోతుంది. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను సేకరించిన తరువాత శాసన సభ్యులతో చర్చించి.. వారి సమ్మతి మేరకు రైతు భరోసా పై నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ మేరకు రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో తప్పులుంటే.. వేలెత్తి చూపాలన్నారు. లోపాలు ఉంటే.. తప్పకుండా సరి చేసుకుంటామన్నారు. బడ్జెట్ లో రైతాంగానికి ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు భట్టి. రైతు రుణమాఫీ కొనసాగిస్తామన్నారు. విద్యా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి వద్దనే విద్యాశాఖ ఉందని తెలిపారు. మరోవైపు చేనేత పరిశ్రమను ఆదుకుంటాం. బతుకమ్మ చీరలతోనే కాకుండా హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ తదితర వాటికి కూడా ఉపయోగించుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న ధరణీ పోర్టల్ సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి వర్గ ఉప సంఘం కృషి చేస్తోందని వెల్లడించారు.

# ఢిల్లీ కోచింగ్ సెంటర్ ఘటన పై రాహుల్ ఫైర్..!



ఢిల్లీలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఓ కోచింగ్ సెంటర్లోకి వరద రావడంతో ముగ్గురు విద్యార్థులు మరణించారు. ఈ ఘటనపై లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన రాహుల్.. ప్రభుత్వ సంస్థల వైఫల్యమే ఘటనకు కారణమని ఆరోపించారు. ప్రతి స్థాయిలో బాధ్యతా రాహిత్యమే మరణాలకు దారి తీసిందని తెలిపారు. భద్రత లేని నిర్మాణాల వల్ల సామాన్య ప్రజలు మూల్యం చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ చేశారు. 'ఢిల్లీలోని ఓ భవనంలోని సెల్లార్లో వరదల మూలంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు మృతి చెందడం దురదృష్టకరం. కొద్ది రోజుల క్రితం వర్షాలకు విద్యుత్ షాక్ తోనూ ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. ఈ మౌలిక సదుపాయాలు పతనం అన్ని వ్యవస్థల సంయుక్త వైఫల్యం. పేలవమైన పట్టణ ప్రణాళిక, సంస్థల బాధ్యతారాహిత్యానికి ప్రజలు ప్రతి స్థాయిలో మూల్యాన్ని చెల్లిస్తున్నారు' అని పేర్కొన్నారు. సురక్షితమైన జీవితాన్ని గడపడం ప్రతి పౌరుడి బాధ్యత అని నొక్కి చెప్పారు.

# అక్బరుద్దీన్ కొడంగల్‌లో పోటీ చేస్తే డిపాజిట్ కూడా రాకుండా చేస్తాం



అక్బరుద్దీన్ కొడంగల్‌లో పోటీ చేస్తే డిపాజిట్ కూడా రాకుండా చేస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. ఇప్పుడు అంకుల్ పోయి అన్నకు వచ్చిండు లెక్క.. ఇంతకు ముందు అంకులు అంకులు అని కేసీఆర్ పోయిండు కదా.. అన్న పదం వచ్చింది. మొన్నటి దాకా ఎంఐఎం వాళ్లు బీఆర్ఎస్ కి మద్దతు ఇచ్చారు. ఇప్పుడు కాంగ్రెస్ కి మద్దతు ఇస్తున్నారు. ఎంఐఎం వాళ్లు గోడ మీద పిల్లులు అని.. అధికారంలో ఎవ్వరూ ఉంటే అటు దూకుతారని పేర్కొన్నారు. మొన్నటి వరకు కేసీఆర్ చాలా మంచోడు అన్నాడు. వీరిని చెడ్డోల్లు అనేది. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కాబట్టి.. కాంగ్రెస్ లోకి వచ్చారు. ఓల్డ్ సిటీని న్యూ సిటీగా మార్చుతా అంటే.. నేను దేనికైనా సిద్ధం అనాలి. కానీ అనడు. నా వ్యాపారం మంచిగా జరగాలి. నేను చేసిన కబ్జాలు బాగుండాలి. ఎవ్వడూ ట్యాక్స్ లు కట్టొద్దు. కేసులు పెట్టొద్దు. 15 నిమిషాలు సమయం ఇస్తే.. ఇందులో నరికి చంపుతా అనేటటువంటి వ్యక్తిని తీసుకొచ్చి కొడంగల్ లో పోటీ చేస్తా అంటే.. గెలుపు మీదేనా ఏంది అని ప్రశ్నించారు.

# నేతాజీ అవశేషాలను తీసుకురావాలి.. ప్రభుత్వాన్ని కోరిన చంద్రబోస్ మనవడు..



జపాన్‌లోని రెంకోజీ ఆలయంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అవశేషాలను వెనక్కి తీసుకురావాలని ఆయన మనవడు చంద్రకుమార్ బోస్ ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 18లోగా వెనక్కి తీసుకురావాలని కోరారు. నేతాజీపై వస్తున్న తప్పుడు కథనాలకు బ్రేక్ పడాలంటే ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం నుంచి తుది ప్రకటన రావాలని ఆయన అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడికి సంబంధించిన ఫైళ్లను బహిర్గతం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం చొరవ తీసుకుందని చెప్పారు. జాతీయంగా, అంతర్జాతీయంగా మొత్తం 10 విచారణల తర్వాత తైవాన్ విమాన ప్రమాదంలో నేతాజీ ఆగస్టు 18, 1945న మరణించారని స్పష్టంగా తేలిందని చెప్పారు. కాబట్టి భారత ప్రభుత్వం నేతాజీ మరణంపై తప్పుడు సమాచారం తొలగిపోయేందుకు భారత ప్రభుత్వం తుది ప్రకటన చేయడం అత్యవసరమని చంద్రకుమార్ బోస్ ఆదివారం మోడీకి ఒక లేఖ రాశారు. నేతాజీ అవశేషాలను ఆగస్టు 18, 2024 నాటికి రెంకోజీ నుండి భారతదేశానికి తిరిగి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నేతాజీ భారత్‌కు తిరిగి రావాలనుకున్నారని, అయితే విమాన ప్రమాదంలో మరణించినందున కుదరలేదని చెప్పారు. రెంకోజీ ఆలయంలో నేతాజీ అస్థికలను ఉంచడం చాలా అవమానకరమని ఆయన అభిప్రాయపడ్డారు. భారత్‌కి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహానేత అవశేషాలు భారత నేలను తాకాలని మేము గత మూడున్నరేళ్లుగా ప్రధానికి లేఖ రాస్తున్నానని చెప్పారు. నేతాజీ కుమార్తె అనితా బోస్ హిందూ సంప్రదాయం ప్రకారం ఆయన అంత్యక్రియలు నిర్వహించాలని కోరుకుంటున్నట్లు బోస్ పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి లేదా ప్రధాన మంత్రి నుండి ఎటువంటి స్పందన రాకపోవడం చాలా దురదృష్టకరమని చెప్పారు. 1945 ఆగస్ట్‌లో జపాన్ లొంగిపోయిన తర్వాత జపాన్ మిలిటరీ విమానంలో తైవాన్‌ను వదిలి రష్యాకు వెళుతుండగా విమాన ప్రమాదంలో నేతాజీ మరణించినట్లు భావిస్తున్నారు.

# నేను ఎంత ఎత్తుకు ఎదిగినా నల్లమల్ల బిడ్డనే



కల్వకుర్తి ప్రాంతాన్ని ఎప్పటికీ మరిచిపోనని పేర్కొన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కల్వకుర్తి కొత్త తండా చౌరస్తాలో జైపాల్ రెడ్డి సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. నేను ఎంత ఎత్తుకు ఎదిగినా నల్లమల్ల బిడ్డనేనని పేర్కొన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి జైపాల్ రెడ్డి చాలా కృషి చేశారు. జైపాల్ రెడ్డికి పదవీతో గౌరవం రాలేదు. ఆయనతోనే ఆ పదవీకి గౌరవం వచ్చింది. జైపాల్ రెడ్డి తను నమ్మిన సిద్ధాంతాన్ని వదిలిపెట్టలేదు. ఓడినా, గెలిచినా పార్టీని మాత్రం వీడలేదు. చాలా మంది గర్వంగా జై పాల్ రెడ్డి గారి అనుచరులం, శిష్యులమని గర్వంగా చెప్పుకోవడం చూశానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఇచ్చింది. కానీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాలేదని చాలా మంది తనను ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ సీఎం అభ్యర్థిని ప్రకటించలేదు. అందుకే ప్రజలు పట్టం కట్టలేదన్నారు. అదే జైపాల్ రెడ్డిని సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తే.. కచ్చితంగా 2014లో అధికారంలోకి వచ్చేదని తెలిపారు.

# బడ్జెట్‌లో తెలంగాణపై చిన్న చూపెందుకు




2024-25 బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి తెలంగాణకు 11వసారి కూడా తీవ్ర అన్యాయం చేశారు. గత పదేళ్లలో మోడీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి "శుష్క వాగ్ధానాలు,శూన్య హస్తాలు" చూపారు. ఈ సారి కూడా మోడీ సూచన మేరకు ఆర్థిక మంత్రి, తెలుగింటి కోడలు నిర్మలా సీతారామన్ 'తెలంగాణ' అనే పదాన్ని కూడా తన 85 నిమిషాల బడ్జెట్ ప్రసంగంలో ఎక్కడా ప్రస్తావించ లేదు. బీజేపీ గత పదేళ్లుగా అదే పనిగా ఇంత అన్యాయం చేస్తున్నా.. మన తెలంగాణ ప్రజలు మాత్రం బీజేపీకి ఓట్లు గుద్ది 8 పార్లమెంట్ సీట్లను కట్టబెట్టి ఇప్పుడు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పుడు తలలు పట్టుకొని ఏం లాభం? మోడీకి మొదటి నుంచి వ్యక్తిగతంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం ఇష్టం లేదు. ఇప్పటికే రెండు మూడు సార్లు 'తల్లిని చంపి, బిడ్డను తీశారు' అంటూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్లలో అనేక సార్లు తెలంగాణ అభివృద్ధి పథకాలకు ఆర్థిక సహాయం చేయాలని గత ముఖ్య మంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి, మంత్రులు కేంద్రానికి అనేక వినతి పత్రాలు, విజ్ఞప్తులు చేశారు. కేంద్ర మంత్రులను కలిసి ప్రాధేయపడ్డారు. అయినా మోడీ ప్రభుత్వం వారి విజ్ఞప్తిని పెడచెవిన పెట్టింది.

### కేవలం మంత్రి పదవులేనా..

తెలంగాణ ప్రజలు 8 ఎంపీ సీట్లలో బీజేపీని గెలిపిస్తే తెలంగాణకు ఒరిగిందేమిటి? కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి కేంద్రంలో మంత్రి పదవులు దక్కాయి. తెలంగాణ ప్రజలకు ఏం దక్కింది? బడ్జెట్‌లో తమ రాష్ట్రాలకు జరిగిన అన్యాయానికి పంజాబ్ వాళ్లు గొంతెత్తారు. కర్ణాటక వాళ్లు కత్తులు దూశారు. బెంగాల్ వాళ్లు బెబ్బులులై గర్జించారు. కానీ తెలంగాణ బీజేపీ నాయకుల గొంతు సభ లోపల, బయటా పెగల్లేదు. వీరు అసమర్థులనీ, కనీసం పార్లమెంట్‌లో నోరు తెరవని వాజమ్మలనీ వారికి వారే రుజువు చేసుకున్నారు. వారికి తెలంగాణ ఆత్మగౌరవం కాపాడాలన్నా సోయి కూడా లేదు. 48 లక్షల కోట్ల పైచిలుకు బడ్జెట్‌లో 4 పైసలు కూడా నిర్మలమ్మ తెలంగాణకు విదిలించలేదు.

### ఊతకర్రలకు ఊతం ఇచ్చి..

చంద్రబాబు, నితీష్ కుమార్ ఊత కాళ్లతో నిలబడిన బీజేపీ ప్రభుత్వం తరపున కృతజ్ఞతా పూర్వకంగా ప్రధాని మోడీ కేవలం తన కుర్చీని కాపాడుకొనేందుకు బిహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఇతోధికంగా నిధులు పారించారు. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌కు ఈ బడ్జెట్‌లో పోలవరం నిర్మాణానికి హామీ లభిం చింది. రాజధాని నిర్మాణానికి నిధులు సమకూర్చింది. ఉత్తరాంధ్ర, రాయలసీమ పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటు ఇస్తుంది. అలాగే బిహార్‌కు రహదారుల నిర్మాణానికి రూ. 26 వేల కోట్లు, పవర్ ప్లాంట్ నిర్మాణానికి రూ. 21,400 కోట్లు, వరదల నివారణకు రూ.11,500 కోట్లు, గయాలో ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మాణానికి, అలాగే పర్యాటక కేంద్రంగా నలంద ప్రాంతం అభివృద్ధికి, కొత్త ఎయిర్ పోర్టులకు, వైద్య కాలేజీలకు బిహార్ రాష్ట్ర బడ్జెట్‌ను తలపించేలా కేంద్ర బడ్జెట్లో కేటాయింపులను ఈసారి నిర్మలమ్మ ప్రభుత్వం చేసింది. ఆ రాష్ట్రాల అభివృద్ధికి నిధులు ఇవ్వవలసిందే. మనకు అభ్యంతరం లేదు. వారిపై మనకు సోదర రాష్ట్రంగా అసూయ కూడా లేదు. కానీ రాష్ట్ర పునర్విభజన చట్టంలో తెలంగాణ కూడా ఉందనే విషయం మోడీ ప్రభుత్వానికి తెలియదా? తెలంగాణపై ఇంత చిన్న చూపు ఎందుకు?

### ఉమ్మడి పోరుతో బీజేపీని ఓడించాలి!

తెలంగాణ పెండింగ్ సమస్యలు ఉదాహరణకు మూసీ రివర్ ఫ్రంట్, రీజనల్ రింగ్ రోడ్, మెట్రోరైల్, బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్, ఐటీఐఆర్ వంటి సమస్యలపై కనీసం బడ్జెట్‌లో నిధులు కేటాయించే ప్రస్తావన ఎందుకు చేయలేదు? తెలంగాణపై ఇంత కక్ష దేనికి? ఈ బడ్జెట్‌లో ఎంతో కొంత నిధులు కేటాయిస్తే కేంద్రానికి పోయేదేముంది? అందుకే తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఉమ్మడిగా బీజేపీ పతనానికి ఏకం కావాలి. బీజేపీయేతర రాష్ట్రాలలో విపక్ష కూటమితో చేతులు కలిపి దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీని గెలవకుండా చూడాలి. మన బీజేపీ ఎంపీలకు తెలంగాణ నుంచి ఓట్లు, సీట్లు మాత్రమే కావాలి కానీ, వారికి తెలంగాణ అభి వృద్ధి అవసరం లేదు. ఉంటే ప్రధానిని, ఆర్థిక మంత్రిని నిధుల కోసం ఎందుకు నిలదీయలేదు? ఇలాంటి నాయకులు మనకు ప్రతినిధులుగా ఉన్నా ఒక్కటే, లేకున్నా ఒక్కటే. అందుకే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీని ఉమ్మడిగా ఎదిరించి చిత్తుచిత్తుగా ఓడించాలి.

# బీఎస్ఎన్ఎల్‌కు పునర్వైభవం రానుందా




ఉచితానికి అలవాటు పడితే అభివృద్ధి మాటేమోగానీ 'ఉన్నది పోయే ఉంచుకున్నది పోయే' అనే సామెత లాగా అవుతుందన్నది మాత్రం ముమ్మాటికి నిజం. ఉచితం అంటూ ప్రజలను నెట్‌కు బానిసలను చేసి వేరే నెట్‌వర్క్ లను బతకనీయకుండా ఏకఛత్రాధిపత్యానికి తెరలేపి ప్రస్తుతం అధిక ధరలు పెంచి జియో వారి వినియోగదారులకు పెద్ద గుణపాఠమే నేర్పింది. ఇందులో బాధాకరమైన విషయం ఏమిటంటే, ఈ నెట్‌వర్క్ అత్యున్నత స్థాయికి చేరడానికి ప్రభుత్వం ప్రోత్సాహం కల్పించడం. 2022 అక్టోబర్ 5న జియో 5జీ సేవలు దేశమంతా అందుబాటులోకి తీసుకొచ్చింది. కానీ బీఎస్ఎన్ఎల్ మాత్రం నేటికీ 4జీ సేవలు అందించలేక పోతోంది. అందుకు ప్రధాన కారణం బీఎస్ఎన్ఎల్ 4జీ పరికరాలు.. స్వదేశీ పరికరాల తయారీదారుల నుంచి మాత్రమే కొనుగోలు చేయాలనే నిబంధన. అందువల్ల 4జీ, అలాగే 5జీ సర్వీసులను ప్రారంభించడానికి ఎక్కువ ఆలస్యమవుతుంది. కానీ రిలయన్స్‌కి మాత్రం ఈ రూల్ వర్తించదు. అందుకే ఆ కంపెనీ ఫిన్లాండ్ ఆధారిత నోకియా నుండి 5%+% నెట్‌వర్క్ పరికరాలను కొనుగోలు చేసి నేడు ఈ స్థాయిలో ఉంది. జియో లాంటి ప్రైవేట్ కంపెనీ విదేశీ పరికరాలను ఉపయోగించి ప్రముఖ స్థాయిలో నిలుస్తుంటే, ప్రభుత్వం బీఎస్ఎన్ఎల్ పునరుద్ధరణ గురించి మాత్రం పట్టించుకోకపోవడం శోచనీయం.

### మంత్రి అనుమతి ఇవ్వకపోవడంతో..

20 సంవత్సరాల క్రితం దేశంలో ఒకే ఒక నెట్‌వర్క్ బీఎస్ఎన్ఎల్ మాత్రమే అందుబాటులో ఉండేది. ఈ నెట్‌వర్క్ అంటే అప్పట్లో ప్రజలకు ఎనలేని విశ్వాసం ఉండేది. అప్పట్లో మారుమూల పల్లెల్లో సైతం పటిష్టమైన సిగ్నల్ వ్యవస్థతో ప్రజల మనసును గెలుచుకున్న నెట్‌వర్క్ నేడు కంటికి కానరాకుండా పోతోంది. ఒకప్పుడు రూ.10 వేల కోట్ల లాభంతో నడిచిన సంస్థ నేడు వేల కోట్లల్లో నష్టాల్లో కూరుకుపోవడానికి కారణాలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 1990లో ల్యాండ్‌లైన్ సేవలతో నెట్‌వర్క్ ప్రారంభించిన బీఎస్ఎన్ఎల్ 2000 సంవత్సరం నాటికి మొబైల్ సేవలను అందించింది. 2005 నాటికి అన్ని నెట్‌వర్క్‌లను వెనక్కి నెట్టి దేశంలోనే నెంబర్‌వన్‌గా ఎదిగింది. అప్పట్లో ప్రభుత్వానికి భారీ లాభాలు తెచ్చిపెట్టిన కంపెనీల్లో బీఎస్ఎన్ఎల్ ఒకటి. 2007లో, WIMAX సాంకేతికతకు అనేక ప్రయోజనాలు ఉన్నాయని గుర్తించిన బీఎస్ఎన్ఎల్, ఆ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవడాన్ని అనుమతించాలని అప్పటి కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. కానీ అప్పటి కేంద్ర టెలికాం మంత్రి ఇందుకు అనుమతి ఇవ్వలేదు. 2009లో మళ్లీ ప్రయత్నించినా అనుమతించలేదు. దీంతో కొత్త టెక్నాలజీని అవలంబించడంలో బీఎస్ఎన్ఎల్ వెనుకబడింది. ఫలితంగా బీఎస్ఎన్ఎల్ భారీ నష్టాలు చవిచూడాల్సి వచ్చింది. మిగిలిన టెలికాం కంపెనీలు కొత్త టెక్నాలజీని త్వరగా స్వీకరించడంతో బీఎస్ఎన్ఎల్‌కి కోలుకోలేని దెబ్బ తగిలింది.

### కొత్త శకానికి నాంది

4జీ నెట్‌వర్క్ కనెక్టివిటీ కోసం బీఎస్ఎన్ఎల్- టీసీఎస్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంతో భారతీయ టెలికాం మార్కెట్లో కొత్త శకానికి నాంది పలికినట్లయింది. ప్రస్తుతం ఉన్న నెట్‌వర్క్‌లు నెల రీచార్జీ ధరలను 12 నుండి 25 శాతం మేర పెంచడంతో.. బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ ఈ సమయంలో సిగ్నల్స్ అందిస్తే ఆ వినియోగదారులందరూ బీఎస్ఎన్ఎల్‌కి మారే అవకాశముంది. టాటా సంస్థ కేవలం ఇంటర్నెట్ సేవలు అందించడమే కాకుండా భారతదేశంలో నాలుగు ప్రాంతాల్లో డేటా సెంటర్లు కూడా నిర్మిస్తోంది. ఇది దేశంలోని 4జీ మౌలిక సదుపాయాలను గణనీయంగా మెరుగుపరుస్తుంది. ఈ అభివృద్ధి ప్రస్తుత మార్కెట్‌ను సవాలు చేస్తూ వేగవంతమైన, మరింత విశ్వసనీయమైన ఇంటర్నెట్ సేవలను అందించడానికి సిద్ధంగా ఉంది. అయితే, బీఎస్ఎన్ఎల్ ఈ భాగస్వామ్యాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోగలిగితే ధరల పెంపుపై అసంతృప్తిగా ఉన్న గణనీయమైన వినియోగదారులను ఆకర్షించగలుగుతుంది. దేశ భవిష్యత్తు కోసం టీసీఎస్ కూడా ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ తో భాగస్వామ్యం కావడం అభినందనీయం. దేశ సంపదను పెంపొందించాలంటే ప్రతి ఒక్కరూ బీఎస్ఎల్ వాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# సంబరాలు వద్దు.. సవాళ్లు వద్దు!




ప్రజల పన్నుల సొమ్ముతో నడిచే ప్రభుత్వాలు ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా, నిజాయితీగా, నిష్పక్షపాతంగా పనిచేయాలి. అప్పుడే ప్రజలకు ప్రభుత్వాలపై విశ్వాసం కలుగుతుంది. దేశభక్తి, క్రమశిక్షణ పెరిగి తమ తమ పనులు చేసుకుంటూ దేశ ప్రగతికి బాటలు వేస్తారు. ఒక రాజ్యం రాజు మరొక రాజ్యం రాజుపై యుద్ధం చేసి గెలిచినప్పుడు కక్ష సాధింపు ధోరణి రాజుపై ఉంటుంది. కానీ ప్రజలపై ఉండేది కాదు. అది రాజనీతి. అధికార కాంక్ష రక్తపాతంతో అధికార మార్పిడి జరిగింది. ఆనాడు ప్రజలు అమాయకులు, నిమిత్తమాత్రులు. ప్రజాస్వామ్యంలో పాలకులను ఎన్నుకోవడంలో ప్రజలే కీలకం. ప్రజాస్వామ్యంలో అధికార మార్పిడి జరిగిన తరువాత పాలకులకు ప్రజలందరూ సమానం. అధికారపక్షం, ప్రతిపక్షాల మధ్య సవాలు విసురుకోవడం, సంబరాలు చేసుకోవడం పరిపాటైంది. శాంతియుతమైన పాలనతోనే అభివృద్ధి జరుగుతుంది. దానితో పేదరికం కనుమరుగవు తుంది. ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ జీవి తాలను మెరుగుపరచుకోవడానికి మంచి పాల కులను ఎన్నుకుంటారు. గెలిచిన నాయకులు ప్రజలు తమకు తాముగా ఉన్నతంగా జీవించడానికి మంచి మార్గాలను అన్వేషించాలి. సంస్కరణలు చేయాలి.

### నల్లధనం ఖాతాలోకి రాలే కానీ...

గతంలో మన ప్రధాని మోడీ నల్లధనాన్ని తెచ్చి ప్రజల అకౌంట్‌లో జమచేస్తానని అన్నారు. నల్లధనం అయితే అకౌంట్‌లోకి రాలేదు కానీ మూడవసారి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకా రం చేసారు. ఇక మన కె. చంద్రశేఖర్ రావు దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని తానే రెండుసార్లు ముఖ్యమంత్రిగా కొనసాగారు. అయితే, ఈ ఎన్నికల్లో ఎక్కువ అభివృద్ధి చేసినా, ఎక్కువ సంక్షేమ పథకాలు ఇచ్చినా ఎన్నికల్లో డబ్బులు పంచినా ప్రజలు ఎవరిని గెలిపించా లనుకున్నారో వాళ్లనే కొద్ది మెజారిటీతోనైనా గెలిపించారు.

### ప్రజలు అన్నీ గమనిస్తారు..

అభివృద్ధి, సంక్షేమం పేరుతో గత ప్రభుత్వం చేసిన అప్పులతో ప్రస్తుతం ప్రభుత్వాన్ని నడపడం ఒక ఛాలెంజ్ అని ప్రతిపక్షాలకు తెలుసు, అయినా ఇంకా అధికార దాహం తీరక ప్రస్తుత ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడానికి ఒక ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఇదంతా ప్రజలు గమనిస్తు న్నారన్న విషయం నాయకులు గమనించాలి. ప్రతిపక్షాలు ఏదైనా సద్విమర్శ చేసి సలహాలు, సూచనలు ఇస్తే బాగుంటుంది. ఇ చ్చిన గడువు లోపల రుణమాఫీ చేస్తే రిజైన్ చేస్తానని సవాల్ విసరడం ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

### మీ విలువ చూసే ఓట్లేస్తారు...

పాలనలో అవినీతికి తావు లేకుండా నిజమైన ప్రజాస్వామ్య పాలనకు విలువను ఇచ్చినప్పుడు ప్రజలు మీరు ఎన్నికల్లో ఖర్చు పెట్టకున్నా మిమ్ములను గెలిపిస్తారు. మిమ్ములను మీరు నిరూపించుకొని ప్రజలలోకి రండి. పిల్లి పాలు తాగుతున్నప్పుడు ఇతరులు గమనించడం లేదని అనుకుంటుంది. అదేవిధంగా నాయకు లు పాలనలో జరిగే తప్పు ఒప్పు నిర్ణయాలను పనితీరును ప్రజలు గమనించడం లేదని అనుకుంటారు. కానీ వారిని మభ్యపెట్టలేరు. ప్రజల సొమ్ముతో ఇచ్చే పథకాలను తమ ఇంటిలో నుంచి ఇస్తున్నట్లుగా తమ పేర్లను పెట్టుకొని అడ్రెస్ లేకుండా అవుతున్నారు. ఇది గమ నించాలి. పాలనలో నిరాడంబరత అవసరం. రాజకీయ నాయకులకు మంత్రులకు ప్రజలతో మాట్లాడే విధానం, చట్టసభలలో మాట్లాడే విధానం, ఓపికగా వినే విధానం, పాలన గురిం చి, మన చట్టాల గురించి తెలుసుకోవడానికి శిక్షణ ఇవ్వాలి. ఇటు నాయకులు సైతం తమ పొలిటికల్ పొజిషన్ గురించి ఆలోచించకుండా ప్రజల బాగు గురించి ఆలోచించాలి.